VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

70/121

6 పేజీలు 7 నయాపైసలు రిజిషరు నెం. A 203

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

విశాలాంధ్ర

సంపుటి 11 | విజయవాడ • 2 మార్చి 1962 • శుక్రవారం | సంచిక 325

ఢిల్లీకి అల్లూరి, సంజీవయ్య, పళ్లంరాజుల ప్రయాణం

శాసనసభ నాయకత్వ విషయమై చర్చలకు

హైదరాబాద్, మార్చి 1

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజుగార్లు నేటి ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. శాసనసభలో నాయకత్వ సమస్యపైన చర్చలకై కాంగ్రెసు అధిష్ఠానవర్గం వీరిని పిలిపించినట్లు తెలుస్తున్నది.

పెడమార్గంపట్టే కాంగ్రెసుకు హెచ్చరిక కమ్యూనిస్టుపార్టీ బలం

ఈ వాస్తవాన్ని ఎన్నికలలో ఆంధ్రప్రజలు నిరూపించారని శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగం

**

కమ్యూనిస్టు అభ్యర్థి విజయసూచకంగా మంగళగిరిలో ఊరేగింపు, పెద్ద సభ

మంగళగిరి, మార్చి 1

"కాంగ్రెస్ ప్రభుత్వం పెడమార్గం పట్టకుండా, ప్రణాళికాబద్ధమైన, అభ్యుదయకరమైన విధానాలను అనుసరించేటట్టు చేయడానికి కమ్యూనిస్టుపార్టీని బలమైన ప్రతిపక్షంగా ఎన్నుకోవడం ఒక్కటే మార్గం. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రజలు అలా కమ్యూనిస్టు పార్టీని బలమైన ప్రతిపక్షంగా ఎన్నుకొని తమ కర్తవ్యాన్ని నిర్వహించినందుకు నా అభివందనలు తెలుపుతున్నాను" అని నిన్న ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారన్నారు.

ఈ సభ మంగళగిరి నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ శాసనసభకు ఎన్నికైన సందర్భంలో ఏర్పాటు చేయబడింది.

బహిరంగసభకు డాక్టర్ నారాయణరావు అధ్యక్షత వహించారు. సభకు ముందు మంగళగిరి నియోజకవర్గానికి చెందిన అనేక గ్రామాలనుండి, మంగళగిరి పట్టణంనుండి వచ్చిన ప్రజలు 3, 4 వేల మందితో ఊరేగింపు జరిపారు. ఊరేగింపును ప్రతి వీధిలోను ఆపి, శ్రీకృష్ణగారిని పూలమాలాలంకృతులను చేశారు. కొబ్బరికాయలుకొట్టి, హారతులు ఇచ్చారు. 7 వ వార్డులో ముస్లిం స్త్రీలు స్వయంగా శ్రీకృష్ణగారిని పూలమాలలతో అలంకరించారు.

కోణపంచాలు, బెస్తలు, రెల్లిప్రజలు తమ సంతోషం వ్యక్తంచేశారు.

అపిమ్మట జరిగిన సభలో శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

"కాంగ్రెస్ నాయకులు, కొన్ని పత్రికలు మూడవ సాధారణ ఎన్నికలలో ఘన విజయం సాధించామని చెప్పుకున్నా, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 61 స్థానాలను కోల్పోయిందన్న సత్యాన్ని కప్పిపుచ్చలేరు. అలాగే కమ్యూనిస్టుపార్టీ తన బలాన్ని 35 స్థానాలనుంచి 51 కి పెంచుకొని 1 స్థానాలను అదనంగా సంపాదించుకొంది. అభ్యుదయ భావాలు కలిగిన ఇండిపెండెంటు సభ్యుల సంఖ్యకూడా బాగా పెరిగింది. అభివృద్ధి నిరోధక భావాలు కలిగిన స్వతంత్ర పార్టీ తన స్థానాన్ని నిలుపుకోగలిగిందిగాని, దాని సంఖ్య శాసనసభలో అదనంగా ఏమంత పెరగలేదు. ముఖ్యంగా ఆ పార్టీ అఖిలభారత అధ్యక్షులు శ్రీ యన్. జి. రంగా కమ్యూనిస్టు అభ్యర్థి చేతిలో ఘోర సంఖ్యలో ఓడిపోవడమే కాకుండా, ఆయన స్వంత జిల్లాఅయిన గుంటూరు జిల్లాలో నే స్వతంత్ర పార్టీకి స్థానం లేకుండా పోయింది. దీనికి గుంటూరుజిల్లా ప్రజలను ప్రత్యేకంగా అభినందించాలి.

జనసంఘం ఓటమి

అత్యంత అభివృద్ధి నిరోధకమైన పార్టీ జనసంఘం దానికి అసలు ఒక్క స్థానంకూడా లేకుండా ఆంధ్ర ప్రజలు చేశారు.

కమ్యూనిస్టుపార్టీ బలం పెరగడం, స్వతంత్రపార్టీ సంఖ్య పెరగకపోవడం, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నుకోబడడం ఒక మార్పును సూచిస్తున్నాయి. అలాగే నలుగురు మంత్రులు, నలుగురు మాజీ మంత్రులు, ముగ్గురు జిల్లాపరిషత్తు అధ్యక్షులు, ఇంకా మంత్రులు కాగల అవకాశాలున్న అనేకమంది కాంగ్రెస్ ప్రముఖులు ఓడిపోవడం కూడా ఒక విషయాన్ని సూచిస్తున్నది.

ప్రభుత్వం, ప్రణాళికా బద్ధమైన అభ్యుదయకర విధానాలను అనుసరించాలని, ప్రభుత్వ అమార్గాన్ని విడనాడి పెడమార్గం తొక్కకుండా దానిని హెచ్చరించడానికి కమ్యూనిస్టుపార్టీ యే సరియైన సాధనమని ప్రజలు ఈ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రజలు కేవలం చైతన్యవంతంగా రాజకీయ విచక్షణను చూపిస్తున్నారు. ముదిరి ఖద్దరు తొడుక్కున్న కోటీశ్వరులాంటి ప్రతి నాయకుడిని వారు నేడు ఆమోదించడానికి సిద్ధంగా లేరు.

ఆంధ్ర రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టీకి స్థిరమైన స్థానం వుందని ఆంధ్ర ప్రజలు నిరూపించారు. 1948-51 లో తీవ్రమైన నిర్బంధవిధానాలకు గురిచేసి, కమ్యూనిస్టులను ఆంధ్రలో అణచివెట్టా

(మిగతా 3 వ పేజీలో)

లోక్‌సభలో పార్టీల పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 1

కాంగ్రెసు	258
కమ్యూనిస్టులు	18
డి. యమ్. కె (మద్రాసు)	7
గణతంత్ర	4
అకాలీలు	3
జనసంఘం	13
స్వతంత్రపార్టీ	8
పి. యస్. పి.	9
సోషలిస్టు	5
ముస్లింలీగు	2
లోక్ సేవా సంఘం (బెంగాల్)	1
ఫార్వర్డుబ్లాక్	1
ఆర్. యస్. పి	1
పంజాబు హిందీ రక్షా సమితి	1
నూతన మహాగుజరాత్ పరిషత్	1
ఇండిపెండెంట్లు	28



ఎన్నికల అనంతరం ఆంధ్రకాంగ్రెసు నాయకత్వ పరిస్థితి

మణిబెన్ పటేల్ ఓటమి

బొంబాయి, మార్చి 1

గుజరాత్‌లోని కాంగ్రెసు పార్లమెంటు సభ్యురాలు కుమారి మణిబెన్ వల్లభాయి పటేల్ ఆనంద్ నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయారు.

ఈమె కీర్తిశేషులైన సర్దార్ వల్లభాయి పటేల్ కుమార్తె. గత పది సంవత్సరాలుగా ఈమె పార్లమెంటు సభ్యురాలుగా వుంటున్నారు.

ఇప్పుడు స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ నరేంద్రసింగ్ మహీదా చేతిలో ఆమె ఓడిపోయారు.

గుజరాత్‌నుండి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, ప్రణాళికా మంత్రి శ్రీ నందా, కేంద్రమంత్రి శ్రీ మనూభాయిషా తిరిగి లోక్ సభకు ఎన్నికయ్యారు.

పశ్చిమ బెంగాల్‌నుండి లోక్‌సభకు కమ్యూనిస్టు ఎన్నిక

కలకత్తా, మార్చి 1

పశ్చిమ బెంగాల్‌లోని బాలూర్‌ఘట్ నియోజకవర్గంనుండి లోక్‌సభకు కమ్యూనిస్టు అభ్యర్థి సర్దార్ ముర్మూ ఎన్నికైనారు.

రాజస్థాన్‌నుండి జనసంఘ అభ్యర్థి

జయపూర్, మార్చి 1

రాజస్థాన్‌లోని కోట పార్లమెంటరీ నియోజకవర్గం నుండి జనసంఘ అభ్యర్థి శ్రీ ఉంకార్‌లాల్ ప్రస్తుతం సభ్యుడుగా కాంగ్రెసు అభ్యర్థిగా వున్న ఓంకార్‌లాల్‌ను పదిమూడువేల వోట్ల మెజారిటీతో ఓడించి లోక్ సభకు ఎన్నికయ్యారు.

కృపలానీపై మీనన్ లక్ష ఓట్ల మెజారిటీ

బొంబాయి, మార్చి 1

ఉత్తర బొంబాయి నియోజకవర్గం నుండి లోక్‌సభకు పోటీచేస్తున్న రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ కృపలానీపైన నేటి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒక లక్షా 25 వేల 558 ఓట్లు అధికంగా తెచ్చుకొన్నారు. ఓట్లలెక్కింపు నేటిసాయంత్రం వరకూ కొనసాగుతుంది.

కేరళలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం బాగా ప్రజల్లోకి ప్రాకిందని ఆరోగ్యశాఖా మంత్రి అన్నారు.



గిద్దలూరులో మంత్రి పిడతల రంగారెడ్డిని ఓడించిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఇ. బలరామిరెడ్డిగారు. తనను గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలర్పించారు.

లోక్‌సభలో కాంగ్రెసుకు మెజారిటీ

న్యూఢిల్లీ, మార్చి 1

లోక్‌సభలో కాంగ్రెసు పార్టీ మెజారిటీ సీట్లను గెల్చుకొన్నది.

లోక్‌సభకు ఎన్నిక కావలసిన మొత్తం సీట్లు 494. అయితే, లోక్‌సభలో వుండే మొత్తం సీట్లు 507. ఇందులో ఆరుగురిని జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నుకొంటుంది. తతిమ్మా ఏడుగురిని రాష్ట్రపతి నామినేట్ చేస్తారు.

ఇప్పటికి ఫలితాలు ప్రకటించిన 346 సీట్లలోనూ కాంగ్రెసుకు 258 సీట్లు వచ్చాయి.

ఈ క్రింది విధంగా రాష్ట్రపతి ఏడుగురు సభ్యులను నామినేట్ చేస్తారు.

ఆంగ్లో ఇండియన్లు 2, అండమాన్ నికోబార్ దీవులు 1, లక్షదీవి 1, మినికోయ్, అమిన్‌దీవి 1, దాద్రానగర్ హవేలీ 1, నాగా కొండజాతుల ప్రాంతం 1.

కేంద్ర మంత్రిత్వశాఖ కార్యదర్శి ఓటమి

న్యూఢిల్లీ, మార్చి 1

కేంద్ర ఉక్కు-గనులశాఖ కార్యదర్శి శ్రీ గజేంద్ర ప్రసాద్‌సిన్హా పాలమూ నియోజకవర్గంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీమతి శశాంకమంజరీ చేతుల్లో ఓడిపోయారు.

రాజస్థాన్‌లో కాంగ్రెసుకు మెజారిటీ లేనిస్థితి

***

కాంగ్రెసుకు ఇతరులకు చెరిసగం సీట్లు

జైపూర్, ఫిబ్రవరి 28

రాజస్థాన్‌లో కాంగ్రెసు మెజారిటీ కోల్పోయింది. 176 స్థానాలున్న రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ 87 స్థానాలు కాంగ్రెసేతర పార్టీలూ, స్వతంత్రులూ కలసి 88 స్థానాలు గెల్చుకొన్నారు.

మిగతా ఒక స్థానంలో కాంగ్రెసు అభ్యర్థికి ఇతరులందరికన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి కాని నిబంధనలకు సంబంధించిన చిక్కులవల్ల ఈ స్థానానికి ఫలితం ప్రకటించబడలేదు. ఈ స్థానంకూడా కాంగ్రెసు పార్టీకి దక్కినప్పటికీ కాంగ్రెస్, కాంగ్రెసేతర పార్టీలకు శాసనసభలో బలం సరిసమానంగా వుంటుంది. అంటే మెజారిటీకి ఒక స్థానం తక్కువవుతుందన్నమాట.

(వివరాలకు 4 వ పేజీ చూడండి)

డా. అహమ్మద్ ఎన్నిక

లక్నో, మార్చి 1

ఉత్తరప్రదేశ్ శాసనసభకు కమ్యూనిస్టు అగ్రనాయకుడు డాక్టర్ జడ్.ఎ. అహమ్మద్ అజంఘర్ జిల్లాలోని కోడగజ్ నియోజకవర్గంనుండి ఎన్నుకోబడ్డారు.

శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడైన శ్రీ జార్ఖండేరాయ్ ఘోసీ నియోజకవర్గంనుండి శాసనసభకు తిరిగి ఎన్నుకోబడ్డారు.

గుంటూరులో ఘన సన్మానం

కమ్యూనిస్టు, ఇండిపెండెంటు శాసన సభ్యులకు

గుంటూరు, మార్చి 1

ఈ ఎన్నికలలో గుంటూరు జిల్లాలో గెలుపొందిన కమ్యూనిస్టు శాసనసభ్యులకు, కమ్యూనిస్టుపార్టీ బలపరచిన ఇండిపెండెంటుశాసన సభ్యులకు గుంటూరుపట్టణంలో రేపు శుక్రవారంనాడు బహిరంగ సన్మానం ఏర్పాటుచేయబడింది.

పట్టణ కమ్యూనిస్టుసమితి, ట్రేడ్ యూనియన్ సంస్థల ఆధ్వర్యాన యీ ఘనసన్మానం జరుగుతుంది.

ఈ సందర్భంలో శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు పెద్ద ఊరేగింపు జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు గాంధీపార్కులో పెద్ద బహిరంగ సభ జరుగుతుంది.

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం

గుంటూరు, మార్చి 1

గుంటూరుజిల్లా కార్యవర్గ సమావేశం మార్చి 6 న ఉదయం 10 గంటలకు గుంటూరులో జిల్లాపార్టీ ఆఫీసులో జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు సమీక్షించబడుతుంది.

యస్. యమ్. బెనర్జీ ఎన్నిక

ప్రముఖ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకుడు

కాన్పూరు, మార్చి 1

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూరు పార్లమెంటరీ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు పార్టీ తోడ్పాటుతో పోటీచేసిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ యస్. యమ్. బెనర్జీ యాభై వేల వోట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు.

ఆయన కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ విజయకుమార్ సింహాను ఓడించారు.

శ్రీ యస్. యమ్. బెనర్జీ రక్షణశాఖ ఉద్యోగుల అఖిలభారత సంఘ నాయకుడు. ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు. ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు కూడా.

శాసనసభలో జిల్లాలవారీ పార్టీల బలాలు

జిల్లా	కాంగ్రెసు	కమ్యూనిస్టు	క. పా. బలపరచిన ఇండి.	ఇండిపెండెంటు	స్వతంత్ర	మొత్తం
శ్రీకాకుళం	13	—	—	2	5	20
విశాఖ	12	3	2	1	2	20
తూర్పు గోదావరి	18	1	3	—	—	22
పశ్చిమ గోదావరి	10	5	1	—	—	16
కృష్ణా	10	6	1	—	—	17
గుంటూరు	11	10	4	—	—	25
నెల్లూరు	14	2	—	1	—	17
చిత్తూరు	1	3	—	3	3	16
అనంతపురం	7	2	4	1	—	14
కడప	2	—	1	3	5	11
కర్నూలు	9	1	3	2	1	11
మహబూబ్‌నగర్	9	—	—	4	1	14
హైదరాబాద్	16	—	—	2	—	18
మెదక్	5	2	—	2	1	10
నల్గొండ		9	—	—	—	12
ఆదిలాబాద్	6	—	—	2	—	8
కరీంనగర్	8	—	2	4	—	14
వరంగల్	[illegible]	2	3	1	1	13
ఖమ్మం	3	5	—	—	—	8
నిజామాబాద్	6	—	—	2	—	8
	176	51	23	30	19	299

గమనిక. ఇండిపెండెంట్లలో విశాఖపట్నం జిల్లానుండి ఎన్నికైన ఒక ప్రజాపార్టీ సభ్యుడూ కరీంనగర్ వరంగల్ జిల్లాలనుండి ఎన్నికైన ఇద్దరు సోషలిస్టులూ వున్నారు. వీరిని కమ్యూనిస్టు పార్టీ బలపరచింది.

మెదక్ జిల్లాలో ఒక అభ్యర్థి చనిపోయినందువల్ల ఆ స్థానానికి ఇంకా ఎన్నిక జరుగవలసివుంది.

క్రుశ్చేవ్ ఉల్‌బ్రిక్ట్ సమావేశం

మాస్కో, ఫిబ్రవరి 28

గత రెండు రోజులుగా తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్, సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌తో ఇక్కడ రహస్య సంభాషణలు జరిపారు. వీరిరువురూ "సహకార సమస్యలపైన" జర్మనీ శాంతిసంధి విషయమై సంపూర్ణమైన ఒప్పందానికి వచ్చారని నేడిక్కడ తెలియవచ్చింది.

సోవియట్ యూనియన్ తూర్పు జర్మనీకి వస్తురూపకమైన పరపతి కల్పించనున్నది. అలాగే తూర్పు జర్మనీతో ఆర్థిక, శాస్త్ర, సాంస్కృతిక సంబంధాలు మరింత పెంపొందనున్నవి. ఉల్‌బ్రిక్ట్ నేడు తిరిగి తూర్పు జర్మనీ వెళ్ళిపోయారు. ఉల్‌బ్రిక్ట్ - క్రుశ్చేవ్ సంభాషణలు సుహృద్భావ వాతావరణంలో సాగాయి.

పార్టీల ఓట్ల బలం

ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగినఎన్నికలలో రాష్ట్రంలోవున్న మొత్తం 1,90,11,417 ఓటర్లలో 1,16,65,642 మంది అనగా 61-36 శాతం పాల్గొన్నారు. చెల్లనిఓట్లు 4,66,380 ఉన్నాయి.

వివిధ పార్టీలకు వచ్చినవోట్లు యీ క్రిందివిధంగా వున్నాయి:

	పోటీచేసిన సీట్లు	గెలిచిన సీట్లు	పోలైన ఓట్లు	శాతం
కాంగ్రెసు	299	176	65,09,865	47-20
కమ్యూనిస్టు	136	51	22,57 748	19-35
స్వతంత్రపార్టీ	140	19	12,39,824	10-62
జనసంఘం	70	—	1,70,029	1-03
సోషలిస్టులు	15	2	72,181	0-71
రిపబ్లికన్	18	—	48 115	0-40
ప్రజాసోషలిస్టు	6	—	34,738	0-23
ఇండిపెండెంట్లు	198	51	23,89,692	20-42

పై అంకెలలో పోలైన ఓట్ల నుండి చెల్లని ఓట్లను మినహాయించలేదు. అలా చేసినప్పుడు వివిధ పార్టీల ఓట్లశాతంలో కొద్దిమార్పు వస్తుంది.

176 కాంగ్రెసు సభ్యులలో పోటీలేకుండా ఎన్నికైన ఆరుగురుకూడ వున్నారు. రామాయంపేట నియోజకవర్గానికి మార్చి 11 న ఎన్నిక జరుగుతుంది. ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ రామగోపాలరెడ్డి కరీంనగర్ జిల్లా మైదారం స్థానంలోను, అదిలాబాద్ జిల్లా బోద్ స్థానంలోను గెలిచినందున యీ రెంటిలో ఒకదానికి రాజీనామా ఇవ్వవలసి వుంది. అందువల్ల ఒకదానిలో తిరిగి ఉపఎన్నిక జరుగుతుంది.


ప్రియా! 'ఆరాధన' సినిమాలో పవిత్ర ప్రేమ అర్థం చేసుకోగలిగాను - నిలువెల్లా కళ్ళు చేసుకుని మీరాక కోసం నిరీక్షిస్తుంటా — మీప్రేయసి

జగపతి పిక్చర్స్ వారి ఆరాధన తప్పక చూడండి


నాగేశ్వరరావు ద్విపాత్ర అభినయాన్ని ప్రజలు అభినందించి ఆదరణ చూపిస్తున్న అపూర్వచిత్రం!

అన్నపూర్ణా వారి ఇద్దరుమిత్రులు తప్పక చూడండి!

నవయుగ

విశాలాంధ్ర

గర్వకారణమా?

ఇంతవరకు తెలిసిన ఫలితాలనుబట్టి శాసనసభలకు ఎన్నికలు జరిగిన వివిధ రాష్ట్రాలలో పదకొండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి తిరిగి మంత్రివర్గాలు ఏర్పరచగల మెజారిటీ లభించింది. కాగా రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెసుపార్టీకి మెజారిటీ రాలేదు.

స్థూలంగాచూస్తే కాంగ్రెసు పార్టీకి ఇదివిజయంగా తోచవచ్చు. కాని ఏమాత్రం నిదానించి పరిశీలించినా ఇది కాంగ్రెసుపార్టీకి, ఇంతకాలం పార్టీ అనుసరిస్తున్న విధానాలకు విజయం కానేకాదని బోధపడగలదు.

మెజారిటీరాని రెండు రాష్ట్రాల విషయం అలా ఉంచి, మెజారిటీ సంపాదించిన చోటకూడా ప్రతి రాష్ట్రంలోనూ, ఒక్క మహారాష్ట్ర మినహా, కాంగ్రెసుపార్టీ సంఖ్యాబలం తగ్గింది.

కాంగ్రెసు పరిపాలనలో అడుగడుగునా వ్యక్తమైన అవినీతి, లంచగొండితనం, పార్టీ స్వార్థాలపైన దేశ ప్రజలు ఈసారి ప్రత్యేకించి తమ తీర్పునిచ్చారు.

పెక్కు రాష్ట్రాలలో మంత్రులు, జిల్లాపరిషత్తు అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ ప్రముఖులు ఓడిపోయారు

ఆంధ్రలో 4 గురు మంత్రులు 8 మంది జిలాపరిషత్ అధ్యక్షులు, మరికొందరు కాంగ్రెసునాయకులు పరాజయం పొందారు.

మైసూరులో అయిదుగురు మంత్రులు. ఇద్దరు డిప్యూటీ మంత్రులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ నిజలింగప్ప ఓడిపోయారు

ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఉపమంత్రులు. రాజస్తాన్‌లో నలుగురు మంత్రులు, ఉపమంత్రులు, బెంగాల్‌లో ఇద్దరు మంత్రులు, ఒక ఉపమంత్రి ఓడిపోయారు.

మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కైలాసనాథ కట్జూయే ఓడిపోయారు.

మద్రాసు, గుజరాత్‌ల వంటి తదితర రాష్ట్రాలలో కూడా మంత్రులు కొందరు ఓడిపోయారు

ఇంత పెద్దసంఖ్యలో కాంగ్రెసు మంత్రులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు ఓడిపోవటం ఏమి తెలియజేస్తున్నది?

కాంగ్రెసుపార్టీ హయాంలో జరిగిన అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పు కాకపోతే ఇది మరేమిటి?

కేరళలో శాసనసభకు ఈసారి ఎన్నికలు జరగలేదు లోకసభకు మాత్రం జరిగాయి. అందులో మొత్తం 18 స్థానాలలో కమ్యూనిస్టులు 6 స్థానాలకు, వారు బలపరిచిన ఇతరులు 4 స్థానాలకు గెలుపొందగా, కాంగ్రెసు ఆరు స్థానాలను మాత్రం గెలుచుకున్నది ముస్లింలీగ్ రెండు స్థానాలను సంపాదించుకున్నది ప్రజాసోషలిస్టుపార్టీ అదనంగా ఒక్క స్థానం పొందకపోగా, ఇదివరకున్న స్థానాలన్నింటినీ పోగొట్టుకున్నది.

రాజ్యాంగచట్టరీత్యా ఇది కేరళ మిశ్రమ మంత్రివర్గానికి వ్యతిరేకంగా కేరళ ప్రజలిచ్చిన తీర్పు అవునో, కాదో తెలియదు నైతికంగా మాత్రం కేరళ ప్రజలు మిశ్రమ మంత్రివర్గానికి. అందులోనూ ప్రత్యేకించి ప్ర సో పార్టీకీ వ్యతిరేకంగా తీర్పిచ్చారని స్పష్టం

ఉత్తరాది రాష్ట్రాలలో మితవాద, మతవాదపార్టీలు బలపడటం ఈ ఎన్నికలలో మరొక విశేషం

రాజస్తాన్, బీహారు, గుజరాత్‌లలో స్వతంత్రపార్టీ ప్రతిపక్షాలన్నింటిలోకి అధిక స్థానాలు సంపాదించగా, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో జనసంఘం ప్రతిపక్షాలలో ప్రథమస్థానం సంపాదించింది.

పంజాబ్‌లో అకాలీపార్టీ ప్రతిపక్షాలలో ప్రథమంగా ఉండగా, మద్రాసులో ద్రవిడ మున్నేట్రకజగం 50 స్థానాలు సంపాదించి ప్రధాన ప్రతిపక్షంగా రూపొందింది

కేవలం ఏదోవిధంగా మెజారిటీ సంపాదించగలిగామనే సంకుచిత దృష్టిని విడనాడి, విశాలదృష్టితో కాంగ్రెసు నాయకత్వం ఈ పరిణామాన్ని పరిశీలించగలిగితే. అభివృద్ధి నిరోధక, కులమతతత్వ పార్టీలబలం ఈ విధంగా పెరగటానికి, తాను అవలంబించిన విధానాలే కారణమని కాంగ్రెస్ పార్టీ గుర్తించగలదు.

భాషా ప్రాతిపదిక నాధారంగా చేసుకున్న పంజాబీ భాషా రాష్ట్రాన్ని ఏర్పరచటానికి కేంద్ర ప్రభుత్వం మొండిగా నిరాకరించటం, ప్రాంతీయ భాషలకు సముచిత స్థానమివ్వకుండా హిందీని దక్షిణాది ప్రజలపై బలవంతంగా రుద్దటానికి జరిగిన యత్నం, అటు అకాలీపార్టీ, ఇటు ద్రవిడ మున్నేట్రకజగంల పెరుగుదలకు ఒక ముఖ్య కారణం.

మాటలలో 'భూసంస్కరణలు, సోషలిజం అనే మాటలు' జపిస్తూ, ఆచరణలో, భూస్వామ్య, పెట్టుబడిదారీ అనుకూల విధానాలను కాంగ్రెస్ అవలంబించినందుననే రాజస్థాన్ బీహారు, గుజరాత్‌వంటి రాష్ట్రాలలో స్వతంత్రపార్టీ పెద్ద శక్తిగా రూపొందగలిగింది.

హిందూ, ముసిం మత తత్వవాదాన్ని అవకాశంకొద్దీ స్వార్థప్రయోజనాలకు వాడుకునేందుకు కాంగ్రెస్‌చేసినయత్నం, కాంగ్రెసు సంస్థలోనే కులమత ధోరణులను, స్వతంత్ర పార్టీ విధానాలనూ చాటుగా బలపరచేవారు ఈ నాటికీ బలంగా ఉండటం - ఇవి అభివృద్ధి నిరోధక మత తత్వ పార్టీల పెరుగుదలకు స్పష్టమైన కారణాలు.

కేరళ, ఆంధ్ర, బెంగాల్, మహారాష్ట్రలలో అభ్యుదయ ప్రతిపక్షాల బలం హెచ్చుకాగా ఇతరరాష్ట్రాలలో మితవాద, మతవాద, కులతత్వపార్టీలు ప్రధాన ప్రతిపక్ష స్థానం ఆక్రమించుకున్నాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థలోపాలక వర్గ పార్టీకి ఎంత స్థానముందో, ప్రతిపక్షపార్టీలకు అంతే స్థానముంది పాలకవర్గ పార్టీ ఏ మార్గంలో అడుగువేసేది నిర్ణయించేది ప్రతిపక్షాల బలమే.

గత 14 ఏండ్లుగా కాంగ్రెసు పార్టీ అవలంబిస్తున్న అభివృద్ధి నిరోధక, ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు క్షేమకరమైన విధంగా మార్చేందుకు ఒత్తిడి చేయుటమా, లేక వాటిని మరింత అభివృద్ధి నిరోధక మార్గంలో మళ్ళించేందుకు కృషిచేయుటమా అనేది నేడు భారతదేశాన్నెదుర్కొంటున్న ప్రశ్న.

ఈ ప్రశ్నకు సాధారణ ఎన్నికలిచ్చిన సమాధానాన్ని, కాంగ్రెసు వాదులు, కాంగ్రెసుపార్టీ నాయకత్వం మాత్రమే కాక, దేశప్రజలందరూ, అన్నిపార్టీలవారు శ్రద్ధగా పరిశీలించవలసి ఉంది

ఒకటి మాత్రంనిజం, కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల విజయం గర్వకారణం మాత్రం కాదు,

కాంగ్రెసు సంఖ్యా బలం తగ్గి అభ్యుదయ ప్రతిపక్షాలు బలపడటం, రెండురాష్ట్రాలలో కాంగ్రెసుకు మెజారిటీరాకపోవటం, ఉత్తరాదిన మితవాద, మతవాద పార్టీలు బలపడటం, దాదాపుఅన్నిరాష్ట్రాలలోనూ కాంగ్రెసుపార్టీసంఖ్యాబలం తగ్గటం, మంత్రులు పెద్దసంఖ్యలో ఓడిపోవటం - మొదలైన అంశాలు కాంగ్రెసు పరిపాలనపై ప్రజలిచ్చిన తీర్పుకు వేర్వేరురూపాలు మాత్రమే.

ఈ విషయాన్ని గుర్తించి, కాంగ్రెసు నాయకత్వం సరియైన గుణపాఠాలను గ్రహించకలదా?

మాస్కోలోని పశ్చిమ జర్మను రాయబారికి తాఖీదు

బాన్, ఫిబ్రవరి 28

జర్మనీ సమస్యపై సోవియట్ - పశ్చిమ రాజ్యాలమధ్య తిరిగి సంప్రతింపులు సాగేటందుకు మాస్కోలోని పశ్చిమ జర్మనీ రాయబారి కొత్త ప్రయత్నం చేస్తున్నట్లు వెలువడ్డ వార్తలపై వ్యాఖ్యానించవలసిందిగా పశ్చిమ జర్మనీ విదేశాంగశాఖ మాస్కోలోని తమ రాయబారి డాక్టర్ హాన్స్ క్రాల్‌ను కోరింది.

ఆంధ్రలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు

***

పి. టి. ఐ. వార్తా సంస్థచే సమీక్ష

ఆంధ్రలో వున్న మొత్తం 43 లోక్‌సభా స్థానాలలోనూ 34 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకొన్నది ఇంతకుముందు దీనికి 38 స్థానాలు వుండేవి

కమ్యూనిస్టు పార్టీ ఏడుస్థానాలు గెలుచుకొన్నది. పార్టీమిత్రుడు మరొకరుకూడా గెలిచారు.

క్రిందటి లోక్‌సభలో కమ్యూనిస్టు పార్టీకి నాలుగు సీట్లు మాత్రమే వున్నాయి ఇప్పుడు దానిని దాదాపు రెట్టింపు చేసుకోగలిగింది.

కాంగ్రెసు అన్ని సీట్లకు పోటీ పెట్టింది. కాంగ్రెసు వారిలో తిరిగి ఎన్నికైన వారిలో కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ముగ్గురు డిప్యూటీ మంత్రులు (శ్రీయుతులు కొత్త రఘురామయ్య, అహమ్మద్ మొహిద్దీన్, బి యస్. మూర్తి వున్నారు

కాంగ్రెసు అభ్యర్థులుగా గెలుపొందిన వారిలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ రిటైర్డు సభ్యుడు శ్రీ బకర్ అలీ మీర్జా, కేంద్ర జలవిద్యుత్ కమీషన్ నుండి రిటైర్ అయిన ఇంజనీర్ డాక్టర్ [illegible] రావు, పర్ విజయ డాక్టర్ [illegible] వున్నారు.

కమ్యూనిస్టుపార్టీ 19 సీట్లకు పోటీచేసి మరో నల్గురు ఇండిపెండెంట్లను బలపరిచింది.

ఏడుగురు పార్టీసభ్యులూ, ఒక పార్టీ మిత్రుడూ గెలుపొందారు

స్వతంత్రపార్టీ 28 సీట్లకు పోటీచేసి ఒక సీటును గెలుచుకొన్నది, ఇప్పటి లోక్‌సభలోకూడా దానికి ఒకసీటే (ఆచార్యరంగా) వున్నది

కమ్యూనిస్టు సమర్థతతో గెలిచిన ఒకరు తప్ప మిగతా 42 ఇండిపెండెంట్లు అందరూ ఓడిపోయారు.

జనసంఘం ఎనిమిది సీట్లకు, రిపబ్లికన్ పార్టీ 4 సీట్లకు, పి యస్ పి ఒక సీటుకు పోటీచేసి మొత్తంగా ఓడిపోయాయి.

అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్యరంగా, ఆంధ్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ఓడిపోవడంతో స్వతంత్ర పార్టీ ఆంధ్రలో ఘోర పరాజయాన్ని పొందిన స్వతంత్రపార్టీ పోటీచేసిన 28 సీట్లలోనూ 11 సీట్లలో ధరావతు కూడ కోల్పోయింది తతిమ్మా సీట్లలో కొన్నిచోట్ల బాగా తక్కువ వోట్లుపడ్డాయి

జనసంఘం తరఫు అఖిలభారత అధ్యక్షుడైన అవసరాల రామారావుగారికి కనీసం ధరావతునుకూడా దక్కించుకోలేక పోయింది

జనసంఘానికి తతిమ్మా ఏడుస్థానాలలోకూడా ధరావతులు పోయినాయి.

కమ్యూనిస్టులు తెనాలి లోక్‌సభ స్థానంలో అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుణ్ణి పెద్ద మెజారిటీతో ఓడించి, అత్యంత ఘనమైనవిజయాన్ని సాధించుకొన్నారు. విజయం పొందిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొల్లా వెంకయ్య ప్రముఖ కిసాన్ నాయకుడు ప్రస్తుతం శాసనమండలిలో ప్రతిపక్ష ఉపనాయకుడుగా వున్నారు.

అయితే కమ్యూనిస్టులు గత పది సంవత్సరాలుగా లోక్‌సభలో వుండి బాగా పనిచేసినట్లు పేరుతెచ్చుకొన్న శ్రీ టి బి. విఠలరావు కేవలం రెండు వేల వోట్ల తేడాతో ఓడిపోవడం పార్టీకి నష్టం క్రింద పరిగణించవచ్చు.

పశ్చిమ గోదావరిలో ఇంతకుముందు ఒకసీటు వుండేది. అయితే ఆజిల్లాలోనే మరో సీటును సాధించడంద్వారా ఆలోటును భర్తీచేసుకోగలిగారు.

అలాగే నల్లగొండజిల్లా యింతకుముందున్న ఒక సీటుకు యిప్పుడు రెండుసీట్లు (శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీ లక్ష్మీదాసు, సంపాదించుకోగలిగారు.

రాయలసీమ, నెల్లూరు ప్రాంతాల నుండి ఇంతకుముందు లేని రెండు సీట్లను శ్రీ వై. ఈశ్వరరెడ్డి, గుజ్జుల ఎల్లమందారెడ్డిగార్ల విజయంద్వారా కమ్యూనిస్టులు సంపాదించుకొన్నారు

అలాగే కృష్ణాజిల్లాలో పార్టీ బలపరచిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ మండల వెంకటస్వామి గెలుపొందారు.

క్రిందటిసారి తనను ఓడించిన శ్రీమతి మోతే వేదకుమారిని ఈసారి ఓడించి ఆ స్థానంనుండి శ్రీమతి విమలాదేవి లోక్‌సభకు ఎన్నుకోబడ్డారు

స్వతంత్రపార్టీ తరపున ఆంధ్ర నుండి లోక్‌సభకు ఎన్నుకోబడిన ఏకైక సభ్యుడు శ్రీ సి యల్. నరసింహారెడ్డి ఆయన పూర్వం జస్టిస్ పార్టీ సభ్యుడు ఈయన చేతిలో పార్లమెంటులో కాంగ్రెసులోని సోషలిస్టు గ్రూపుకు చెందిన శ్రీ టి. యన్. విశ్వనాథరెడ్డి ఓడిపోయారు.

ఆంధ్ర నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులందరిలోనూ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు హెచ్చువోట్లు - (2,04,888 వోట్లు) వచ్చాయి.

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

మని కాంగ్రెసువారనుకున్నారు కాని 1952 లో కమ్యూనిస్టుపార్టీని ఎన్నికలలో గెలిపించి, పార్టీపట్ల తమ ఆదరణ సడలలేదని ఆంధ్ర ప్రజలు నిరూపించారు

1955 ఎన్నికలలో ఓడిపోయిన తరువాత కమ్యూనిస్టు పార్టీ, తిరిగి పుంజుకోలేదని భ్రమలు పొందిన కాంగ్రెస్ వారికి 1962లో కమ్యూనిస్టు పార్టీని 1955లో వున్న అధిక సంఖ్యలో ఎన్నుకొని ప్రజలు [illegible]

కమ్యూనిస్టుపార్టీ కార్మికుల, కష్టజీవుల పార్టీగా, ప్రజాహృదయాల్లో స్థానం ఆక్రమించుకుంది. 1955 లో తగిలిన దెబ్బకు తట్టుకొని నిలబడటమే కాకుండా 1962లో కాంగ్రెసుకు కొంతవరకు ఎదురుదెబ్బ తీయగలిగింది

ప్రజా విజయం

ఈ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ విజయం ప్రజల విజయం. స్వతంత్ర పార్టీకి డబ్బువుంది. కాంగ్రెస్‌పార్టీకి డబ్బు అధికారం రెండూవున్నాయి నీతి అవినీతి అన్నది లేకుండా బెదిరించి, లాలించి, మోసగించి ఓట్లనుకొని, కులతత్వాన్ని రెచ్చగొట్టి, సారా త్రాగించి ఎన్నికలలో గెలవాలని ప్రయత్నించింది కమ్యూనిస్టుపార్టీ ఓట్లను కొనలేదు సారా త్రాగబోయించలేదు. కులతత్వం రెచ్చగొట్టలేదు అబద్ధాలు చెప్పలేదు ఆశలు చూపలేదు రాజకీయాలు చెప్పి, ప్రజలను చైతన్యవంతులను కావడానికి సభలు పెట్టాం ప్రచారం చేశాం. పరిశుద్ధమైన పద్ధతులు చేబట్టాం అందుకే 51 స్థానాలు గెలిచినందుకే కాకుండా పరిశుద్ధమైన పద్ధతులను అవలంబించి ఈ విజయాలను సాధించినందుకు అంతకన్నా ఎక్కువగా గర్విస్తున్నాము

ద్రవ్యవ్యయం సాగించి, కులత్వతం ప్రేరేపించి, ప్రజలలో చీలికలు తెచ్చి సారాపోసి మనుష్యులను హీనపరిచి దిగజార్చి, సాధించి విజయాలు శాశ్వతాలు కాలు అటువంటి పద్ధతులు పనికిరావని, రాజకీయ చైతన్యం కల్గిన ఈ ప్రజలు ఆ పద్ధతులకు వ్యతిరేకులని ఈ నియోజకవర్గం నిరూపించింది అందుకు మిమ్ములను కమ్యూనిస్టుపార్టీ తరఫు అభినందిస్తున్నాను.

కమ్యూనిస్టుపార్టీ తరఫున పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థులు నిత్యం, ప్రజలతో సంబంధాలు వుంచుకొని, వారి కష్టసుఖాలను శాసనసభలో ప్రతిబింబించి వారితరఫున పోరాడుతామని హామీయిస్తున్నాను యం ఎల్. ఏ హోదాను స్వార్థం కొరకు, పర్మిట్ల కొరకు, లైసెన్సుల సంపాదనకొరకు ఉపయోగించబోరని హామీ యిస్తున్నాను

ప్రభుత్వం మంచి తలపెడితే, దానిని తప్పకుండా కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తుంది. కాని ప్రజలమీద అదనపు భారం మోపితే ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తే కమ్యూనిస్టు పార్టీ కాయశక్తులా ప్రతిఘటిస్తుంది.

ప్రజాఉద్యమ ఆవశ్యకత

అయితే శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను శక్తివంతంగా ఓడించాలంటే శాసనసభ వెలుపల సమస్యలమీద ప్రజా ఉద్యమం ఉండాలి. ప్రజాసంస్థలు బలపడాలి. పార్టీనిర్మాణం పటిష్ఠంగా వుండాలి

స్వతంత్ర పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా నిరాకరించి, కమ్యూనిస్టు పార్టీని ఎందుకు ఆంధ్రప్రజలు ఎన్నుకున్నారో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలోచిస్తారని ఆశిస్తున్నాను ప్రజలు ఇంకా అభ్యుదయ విధానాలు కావాలని కోరుతున్నారు.

మంత్రులపై ప్రజలకుగల తీవ్ర వ్యతిరేకత పిడతల రంగారెడ్డి, కొండా వెంకటరంగారెడ్డి, కొండా లక్ష్మణ్ గార్ల ఓటమి తెలియజేస్తున్నది కాంగ్రెస్ నాయకులు మారకపోయినా, దేశం మారకుండా వుండదని కాంగ్రెసు నాయకులు గ్రహించాలి.

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ, తరఫున కమ్యూనిస్టుపార్టీని గెల్పించిన అనేక లక్షలమంది ఓటరకు, అహర్నిశలుపాటుపడిన కార్యకర్తలకు, పార్టీ విజయానికి తోడ్పడిన అనేకమంది సానుభూతిపరులు, స్నేహితులకు ధన్యవాదాలు చెబుతున్నాను" అని శ్రీ రాజశేఖరరెడ్డి గారన్నారు.

తరువాత వేములపల్లి శ్రీకృష్ణగారు ప్రసంగిస్తూ మంగళగిరి నియోజకవర్గం ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలిపించినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ విజయం సాధించడానికి అనేక ప్రయాసలకు ఓర్చి అహర్నిశలు దీక్షతోను, పట్టుదలతోను పనిచేసిన కార్యకర్తలకు విప్లవాభివందనలు చెప్పారు. ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉదారంగా, విరాళాలిచ్చి పార్టీ ఈ ఎన్నికలలో అధిక యిబ్బందులు లేకుండా చేసినందుకు దాతలందరికి కృతజ్ఞతాభివందనలు చెప్పారు.

అల్జీరియాలో ఘోరం

యుద్ధ విరమణ జరగకుండా ఫాసిస్టు సంస్థచే టైం-బాంబుల ప్రేలుడు: 30 మంది మరణం

ఆల్జీర్స్, ఫిబ్రవరి 28

అల్జీరియాలో శాంతి ఏర్పడకుండా డిగోల్ విధానాన్ని వ్యతిరేకించే ఫ్రెంచి అనుకూల ఫాసిస్టు సంస్థ "ఓ.ఎ.ఎస్."కు చెందినవారు మరోసారి తీవ్ర ఘర్షణలు రెచ్చగొట్టడానికి సన్నద్ధమైనారు. వీరు నేడు ఓరాన్‌లో టైం-బాంబులు తినిత ప్రేలుళ్ళద్వారా 30 మంది ముసిం జాతీయులను తమ పొట్టన పెట్టుకున్నారు. ఇంతకన్నా ఎక్కువ మందే చనిపోయి వుండవచ్చని, ఏమంటే [illegible] ముస్లింలు గుమిగూడి గాయపడిన అనేకమందిని యిళ్ళకు తీసుకుపోయారని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

ఈ ఫాసిస్టుసంస్థవారు కార్లలో వుంచిన రెండు టైం బాంబుల మూలంగా తీవ్రమైన ఘాతం సంభవించింది రెండు బాంబులు ప్రేలినప్పుడు [illegible] ముస్లింలు కొందరు ఒక ఫ్రెంచివానిని చంపివేశారు.

తిరిగి జాతీయవాదుల పార్లమెంటును సంప్రతించకుండానే యుద్ధవిరమణను ప్రకటించడానికి అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వానికి అధికారమివ్వబడిందని అల్జీరియా వర్గాలవారు చెప్పారు. తాత్కాలిక మంత్రివర్గం రేపు అంటే గురువారం నాడు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు గావించింది ఈ సమావేశం ట్యూనిస్‌లో జరుగుతుంది

కేరళలో పార్టీల ఓట్ల బలం

తిరువనంతపురం, మార్చి 1

కేరళ రాష్ట్రంలో 18 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వివిధ పార్టీలకు యీ క్రింది విధంగా ఓట్లు వచ్చాయి.

	పోటీచేసిన సీట్లు	గెలిచిన సీట్లు	పోలైన ఓట్లు	శాతం
కాంగ్రెస్	14	6	18,95,226	33-6
పి ఎస్. పి.	4	—	5,46,621	9-7
కమ్యూనిస్టు	14	6	19 60,783	34-7
ఆర్ ఎస్ పి.	1	1	1,99,377	3-5
ఇండిపెండెంటు	14	3	6 79,038	12-00

మొత్తం ఓటరు 80,08,252; అందులో 56,46 052 — అనగా 70-55 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలైన ఓట్లనుండి చెల్లని 1,17,069 ఓట్లను మినహాయించలేదు. అందుకని వివిధపార్టీల శాతంలో కొద్దిపాటి మార్పు వస్తుంది.

ఇండిపెండెంట్లలో 4 గురు జనసంఘం, ఒక స్వతంత్రపార్టీ అభ్యర్థి వున్నారు మిగతా వారిలో ముగ్గురు కమ్యూనిస్టులు బలపరిచిన ఇండిపెండెంట్లు, ఈ ముగ్గురూ ఎన్నికైనారు.

కేరళలో మరో ఇండిపెండెంటు గెలుపు

లోక్‌సభలో పార్టీల బలాబలు

తిరువనంతపురం, ఫిబ్రవరి 28

కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతో కేరళనుండి లోక్‌సభకు పోటీచేసిన మరో ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఎస్. కె పొట్టెక్కాట్ 64950 వోట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సుకుమారన్ అజీకోడ్‌ను ఓడించి ఎన్నికయ్యారు

శ్రీ పొట్టెక్కాట్ ప్రసిద్ధ మళయాళ రచయిత, కాంగ్రెసు అభ్యర్థి కూడా రచయితే

దీనితో కేరళలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు ఆరుగురూ, కమ్యూనిస్టు ఇండిపెండెంటు ముగ్గురూ, కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతో పోటీచేసిన ఆర్.యస్.పి. నాయకుడు శ్రీ శ్రీకంఠన్ నాయర్ మొత్తం పదిమంది ఎన్నికయ్యారు కాంగ్రెసు పార్టీ ఆరుసీట్లను ముస్లింలీగు రెండుసీట్లను గెలుచుకొన్నాయి.

పాత్రికేయులపైన విదేశీ రాయబార కార్యాలయాల ప్రభావం

***

ఢిల్లీలోని ఐరాస గోష్ఠిలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఏవో కొన్ని ఆశలు కల్పించడం ద్వారా దేశంలో ఉన్న విదేశీ రాయబార కార్యాలయాలు పాత్రికేయులపైన ఎలాంటి ప్రభావం కలుగజేస్తాయి అనేఅంశంమీద ఇక్కడ జరుగుతున్న ఐరాస గోష్ఠి నేడు చర్చించింది.

వార్తాస్వాతంత్ర్యంపైన ఈ గోష్ఠి జరుగుతున్నది

పాత్రికేయులపైన విదేశీ రాయబార కార్యాలయాల ప్రభావమేమిటి అనే సమస్యను భారత ప్రతినిధి శ్రీ దుర్గాదాస్ లేవనెత్తారు పాత్రికేయవృత్తిలో హోదాను నిలబెట్టుకోవాలంటే ఈ సమస్యకు గోష్ఠి పరిష్కారమార్గాన్ని కనుగొనాలని శ్రీ దుర్గాదాస్ కోరారు.

పత్రికలకు విదేశీ రాయబార కార్యాలయాలు అందజేసే సమాచారం ప్రచ్ఛన్న యుద్ధవాతావరణాన్ని సృష్టించేదేనని శ్రీ దుర్గాదాస్ అన్నారు.

రాయబార కార్యాలయాలు పత్రికలను అనేక పద్ధతుల్లో లోబట్టుకోజూస్తాయి. పాత్రికేయులలో పార్టీలు ఏర్పాటుచేయడం, ఇతరదేశాలకు వెళ్లేందుకు ఫెలోషిప్పులను అందజేయడం, డబ్బుఇవ్వడం ప్రకటనల రూపంలోనూ, పబ్లిషింగ్, ప్రింటింగ్ ఆర్డర్లరూపంలో డబ్బు ఇవ్వడం పాత్రికేయులను వశపరచుకొనే పద్ధతుల్లో కొన్ని అని ఆయన తెలియజేశారు.

ఇదంతాకూడా ప్రచ్ఛన్న యుద్ధంలో ఒక భాగమే. దాని ప్రభావం పాత్రికేయ వృత్తిపై పెద్దగా వుంటుందని శ్రీ దుర్గాదాస్ అన్నారు

ఆస్ట్రేలియా ప్రతినిధి నిరాకరణ

శ్రీ దుర్గాదాస్ చెప్పిన అంశాలలో ఆస్ట్రేలియా ప్రతినిధి [illegible] బార్ట్‌లెట్ నిరాకరించారు పాత్రికేయుల పని పరిస్థితులు గాని, హక్కులు గాని కోతాయని భయపడ నవసరంలేదని బార్ట్‌లెట్ చెప్పారు విదేశీ రాయబార కార్యాలయాలు అనేకమందితో సమాచారాన్ని తయారుచేసినప్పటికీ అలాంటిదాన్ని ఎవ్వరూ చదవడం లేదని ఆయన చెప్పారు.

పాత్రికేయులు డబ్బు పుచ్చుకొని రాసే రాతలను నిరుత్సాహ పరచవలసిందేనని ఆయన అంగీకరించారు కాని ఒక దేశాన్ని సందర్శించి తమకు నచ్చిన విషయాలను వ్రాయమని కోరడం లంచమిచ్చి వశపరచుకోవడం అని చెప్పడానికి వీల్లేదని బార్ట్‌లెట్ చెప్పారు

మరో భారతీయ ప్రతినిధి శ్రీ జె పి. చతుర్వేది ప్రసంగిస్తూ, పాత్రికేయులకు తగినంత వేతనం చెల్లించితే విదేశీ రాయబార కార్యాలయాలు కల్పించే ఆశలు అర్థంలేనివిగా తయారౌతాయని అన్నారు

పాత్రికేయ వృత్తిని అభాసుపాలు చేసే అవకాశాలు ఒక భారతదేశంలోనే ఉన్నాయేమో, అలాగే భారతదేశంలో ఉన్న రాయబార కార్యాలయాలు మాత్రమే అలాంటి ఆశలు చూపుతున్నాయేమో లేక ఇతర దేశాలలో ఉన్న కార్యాలయాలు కూడా అదే పని చేస్తున్నాయో తెలుసుకోవడం ఆసక్తిదాయకమైనదని సురవాక్ ప్రతినిధి పీటర్ రాడ్‌క్లిఫ్ చెప్పారు

రాయబార కార్యాలయాల వద్దకు వెళ్ళి తమ కేదో సహాయం చేసి పెట్టవలసిందిగా మరి తప్పు పద్ధతుల్లో వెళ్ళి అడిగే పాత్రికేయులను గురించి కూడ చర్చ జరిగితేగాని అసలు చర్చ సమగ్రం కాజాలదని హాంగ్‌కాంగ్ ముఖ్య ప్రతినిధి ఎం. మవాసిన్ అన్నారు

తర్వాత జరిగిన చర్చ పాత్రికేయులకు శిక్షణ ఇచ్చే అంశంపైన జరిగింది

మహారాణి గాయత్రీదేవి ఎన్నిక

స్వతంత్రపార్టీ అభ్యర్థిగా లోక్‌సభకు

జయపూర్, మార్చి 1

జయపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి లోక్‌సభకు స్వతంత్రపార్టీ అభ్యర్థిగా పోటీచేసిన మహారాణి గాయత్రీదేవి ఒక లక్ష 57 వేల వోట్ల మెజారిటీతో ఎన్నుకోబడ్డారు

ఆమెతో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీమతి శారదా భార్గవ పోటీచేశారు ఆమె ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలు

బీహారులోని పోలమూల్ నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీమతి శశాంకమంజరి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాజేంద్ర ప్రసాద్ సిన్హాను ఓడించి లోక్‌సభకు ఎన్నికయ్యారు ఈ నియోజకవర్గంలోనే పోటీచేసిన పి యస్. పి., జార్ఖండ్ పార్టీ అభ్యర్థులు ధరావతులు కోల్పోయారు

కేంద్రమంత్రి శ్రీ ఎస్.కె.డే. ఎన్నిక

కేంద్ర కమ్యూనిటీ డెవలప్‌మెంటు శాఖా మంత్రి శ్రీ యస్. కె. డే రాజస్థాన్‌లో నాగౌర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు ఈయనతో పోటీచేసిన ఇండిపెండెంటు అభ్యర్థి 30 వేలవోట్ల తేడాతో ఓడిపోయారు.

మంత్రి రాజబహదూర్ ఎన్నిక

కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ రాజస్థాన్‌లోని భరత్‌పూర్ నియోజకవర్గంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి రాజా మాన్‌సింగ్‌ను ఓడించి లోక్‌సభకు ఎన్నికయ్యారు ఆయనకు దాదాపు 12 వేల మెజారిటీ వచ్చింది.

అదృష్టమంటే...

బొంబాయి ఫిబ్రవరి 28

మహారాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో మహాడ్ నియోజకవర్గంలో కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు అభ్యర్థులిద్దరికీ సమానంగా ఓట్లువచ్చాయి. లాటరీ వేయగా అదృష్టం కాంగ్రెసు అభ్యర్థిని వరించింది.

శ్రీ యస్ బి. సావంత్ (కాం)కు శ్రీ యస్ వి సాలుంకే (పి. యస్ పి.)కు చెరి 12664 ఓట్లు వచ్చాయి. లాటరీలో కాంగ్రెసు అభ్యర్థి గెలిచారు ఈ నియోజకవర్గంలో మరో ముగ్గురు అభ్యర్థులుకూడ పోటీ చేశారు

జంషెడ్‌పూర్‌లో కమ్యూనిస్టు గెలుపు

పాట్నా, ఫిబ్రవరి 28

బీహారు శాసనసభకు జంషెడ్‌పూర్ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామావతార్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి [illegible] మీద 12,610 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు.

కేరళ మిశ్రమకూటమిపై ప్రజల అవిశ్వాస ప్రకటన

126 శాసనసభ నియోజకవర్గాల్లో 72 స్థానాల్లో ప్రతిపక్షంవైపు ఓటర్ల మొగ్గు: ప్రభుత్వం రాజీనామాఇవ్వాలనికమ్యూనిస్టుసభ్యునిడిమాండ్

తిరువనంతపురం, ఫిబ్రవరి 28

కేరళ రాష్ట్రంలో జరిగిన లోకసభ ఎన్నికల్లో 72 శాసన సభా నియోజకవర్గాల్లోని అత్యధిక సంఖ్యాక ఓటరు ప్రభుత్వ పక్షాలైన కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలకు వ్యతిరేకంగా ఓటు చేశారు

కేరళలోని మొత్తం శాసనసభ నియోజకవర్గాలు 126. పార్లమెంటు స్థానాలు 18.

72 నియోజకవర్గాల్లో, అత్యధిక సంఖ్యాక ఓటర్లు వ్యతిరేకంగా ఓటు చేసినప్పుడు ప్రజాతీర్పును మన్నించి కాంగ్రెసు పి యస్ పి. లు గద్దెనుండి దిగిపోవాలని రాష్ట్రశాసన సభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. కె రామకృష్ణన్ డిమాండ్ చేశారు.

గవర్నరు ప్రసంగంపై జరుగుతున్న చర్చలో ప్రసంగిస్తూ శ్రీ రామకృష్ణన్ ఇలా అన్నారు:

రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకించి ముఖ్యమంత్రి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారు

ప్రజలకు చేసిన వాగ్దానాలను ప్రభుత్వ నెరవేర్చిందీ లేనిదీ గవర్నరుచేత చెప్పించడం విచారించదగింది.

ప్రస్తుతం రాష్ట్రంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలు రుజువుచేసిన విషయమేదైనా ఉన్నదంటే అది ప్రభుత్వం తన వాగ్దానాలను భంగం చేసిందనడమే.

72 కు పైబడ్డ శాసనసభ నియోజకవర్గాలోని అత్యధిక సంఖ్యాక ఓటరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేశారు మరలాంటప్పుడు ప్రజల తీర్పును మన్నించే ధైర్యం ప్రభుత్వానికున్నదా?

ప్రతిపక్షంవెంట ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారనికూడా ఈ ఎన్నికలు ధృవపరిచాయి. అందువల్ల ప్రతిపక్షంకోరే విధానాలు అనుసరించడం ప్రభుత్వధర్మం."

మరో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి బాలచంద్రమీనన్ ప్రసంగిస్తూ, ఈ ఎన్నికలు ముఖ్యమంత్రిపైన, ఆయన పార్టీమీద విశ్వాసరాహిత్య తీర్మానమేనని అన్నారు.

ప్రణాళికా విధానంలోచేసిన [illegible] ముఖ్యమంత్రిని ప్రజలు నిరాకరించారనికూడా ఆయన చెప్పారు.

మిశ్రమ మంత్రివర్గం "జాయింట్ స్టాక్ ట్రేడింగ్ కంపెనీ" అని మరో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇ పి గోపాలన్ వర్ణించారు

అవినీతిని అరికట్టడానికి గట్టి చర్యలు ప్రభుత్వం తీసుకొంటున్నదన్న గవర్నరు ప్రసంగంలోని ఒక భాగాన్ని ప్రస్తావించి, నిజం చెప్పాలంటే అవినీతిని గట్టిగా ప్రభుత్వం అనుసరిస్తున్నదని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ జోసెఫ్ చాజికాట్ విమర్శించారు

నౌషీర్ బరూచా ఓటమి

బొంబాయి, ఫిబ్రవరి 28

మహారాష్ట్రలోని జల్గాన్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సమితి తోడ్పాటుతో పోటీచేసిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ నౌషీర్ బరూచా కాంగ్రెస్ అభ్యర్థి చేతుల్లో ఓడిపోయారు.

శ్రీ నౌషీర్ బరూచా క్రిందటిసారి సంయుక్త మహారాష్ట్ర సమితి టిక్కెట్టుపై లోక్‌సభకు ఎన్నికయ్యారు.

కేరళలో ఎన్నికల ఫలితాల ప్రభావం

కాంగ్రెసు, పి. యస్. పి. కూటమి చర్చ

తిరువనంతపురం ఫిబ్రవరి 28

కేరళలో జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలను కేరళ కాంగ్రెసు కార్యవర్గం నేడు సమీక్షించింది

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాజ్యాంగరీత్యా, చట్టరీత్యా చూస్తే రాష్ట్ర ప్రభుత్వం మీద తీర్పు కాదని కాంగ్రెసు భావిస్తున్నదనీ కాబట్టి కాంగ్రెసు, పి యస్ పి కూటమి ప్రభుత్వం రాజీనామా చేయ నవసరం లేదనీ సమావేశం అనంతరం శ్రీ శంకర్ అన్నారు. అయితే యీ సమస్యలో ఇమిడివున్న అన్ని అంశాలను పరిశీలిస్తున్నామన్నారు

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, పి ఎస్. పి కూటమి చాలా దెబ్బతిన్నది. ఎన్నిక జరిగిన 18 లోక్‌సభ స్థానాలకు యీ కూటమి పోటీపెటగా ఆరుస్థానాలను మాత్రమే గెలిచింది ఆ ఆరు కూడ కాంగ్రెసుకే వచ్చాయి పి. ఎస్ పి. కి ఒక్క సీటుకూడ దక్కలేదు.

ఇలాంటి విషయంలో శాసనసభ పార్టీ, ఏమీ నిర్ణయించలేదనీ, ఆయా పార్టీలు వాటి అధిష్ఠానవర్గాలు నిర్ణయించవలసి ఉన్నదనీ శ్రీ శంకర్ అన్నారు.

ఈ జాయింటు సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ థానుపిళ్ళై విలేఖరులతో మాట్లాడుతూ మంత్రివర్గం రాజీనామా చేస్తుందని వెలువడుతున్న వార్తలలో నిజంలేదనీ, తమ కూటమి ఇకముందు కూడా కొనసాగుతుందని చెప్పారు.

ఈ విషయాన్ని శ్రీ శంకర్ దృష్టికి తేగా ప్రజాస్వామ్యంలో ఏ విషయం గురించి ఖచ్చితంగా చెప్పడానికి వీలులేదని వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని శ్రీ శంకర్ [illegible] నీ, కొందర [illegible] లపో యిచ్చారని తెలుస్తు

బహిరంగ వేలము
ప్రకటన

1962 - 63 సంవత్సరమునకుగాను చిలకలూరిపేట పంచాయతీ యేరియాలోని ఈ దిగువ నుదహరించిన అయిటములకు ఫీజు వసూలు చేసుకొను హక్కును పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, లేక వారిచే నిర్ణయించిన అధికారిచేగాని ది 14-3-1962 మధ్యాహ్నము 1-30 గంటల నుండి పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాటకు సంబంధించిన వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును. పాటలో పాల్గొనువారు ముందుగా మొతుబరి సర్టిఫికెట్టు యీ క్రింది సంతకం చేసినవారికి అందజేయవలెను.

వివరములు :

1 కూరగాయల మార్కెట్టుకుగాను చెల్లించవలసిన ధరావతుసొమ్ము (డిపాజిట్టు : 500-00.
2. బస్‌స్టాండుకుగాను, చెల్లించవలసిన ధరావతుసొమ్ము (డిపాజిట్టు): 300-00
3 లారీ స్టాండు, చెల్లించవలసిన ధరావతు సొమ్ము (డిపాజిట్టు): 200-00
4 కార్టుస్టాండు, చెల్లించవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్టు : 300-00
5. స్లాటరుహౌసు చెల్లించవలసిన ధరావతుసొమ్ము(డిపాజిట్టు):100-00.

(Sd) జి ఎ ప్రకాశరావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చిలకలూరిపేట,
పంచాయతీ, 26-2-62

టెండరు నోటీసు
చిలకలూరిపేట పంచాయతీ

1962-63 సంవత్సరమునకు చిలకలూరిపేట పంచాయతీకి కావలసిన యీ దిగువ చూపబడిన అయిటములు సప్లయి చేయుటకుగాను యీ దిగువ సంతకము చేసిన వారిచేగాని, లేక వారిచే అనుమతి పొందబడినవారిచేగాని సీలువేసిన టెండర్లు ది 12-3-62 తేదీ సోమవారము సాయంత్రము 4 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడి అదే రోజున 4-30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. తదితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో ఏ రోజు నైనను తెలిసికొనవచ్చును.

వివరములు

1 బస్‌స్టాండులోని చలివేంద్రంకు మంచినీరు సప్లయిచేయుటకు చెల్లించవలసిన డిపాజిట్టు రు 10-00
2 కిరసనాయిలు, డీసెలు ఆయిలు, ఇంజను ఆయిలు గ్రీసు, [illegible] సప్లయిచేయుటకు చెల్లించవలసిన డిపాజిట్టు, రు 20-00.
3 పబ్లిక్ హెల్తు బండ్లకు గున్న పోతులను సప్లయిచేయుటకు చెల్లించవలసిన డిపాజిట్టు రు 30-00
4 ఎద్దులకు మేత సప్లయి నిమిత్తం చెల్లించవలసిన డిపాజిట్టు రు. 20-00

(సం.) జి ఎ ప్రకాశరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
చిలకలూరిపేట పంచాయతీ,
ది 26-2-62.

టెండరు నోటీసు
చిలకలూరిపేట పంచాయతీ

చిలకలూరిపేట పంచాయతీకి సంబంధించిన యీ దిగువ షెడ్యూలు [illegible] పనులకుగాను సీలు వేసిన టెండర్లు యీ పంచాయతీ రిజిష్టరు కంట్రాక్టర్ల నుండి ది 12-3 62 తేదీ సాయంత్రము 4 గంటల వరకు యీ దిగువ సంతకము చేసినవారిచే గాని, వారిచే అనుమతి పొందబడినవారిచే గాని పంచాయతీఆఫీసు తీసుకొనబడును తదితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు సమయములో ఆఫీసు నందు తెలిసికొనవచ్చును.

షెడ్యూలు
పని వివరము

1. నాయుపోలు వీరన్న సంగారి యింటి నుండి చీరాలరోడ్డు వరకు మెటలు వేయుటకు - ఎస్టిమేటు రు 950/- లు, డిపాజిట్టు రు 50/- లు
2 రవ వార్డు బావి ప్లాటుఫారం కట్టుటకు - ఎస్టిమేటు రు 950/- లు, డిపాజిట్టు రు 50/- లు
3 తీర్థదాలమూర వీధి కాలువ పని పూర్తిచేయుటకు - ఎస్టిమేటు రు [illegible]00/- లు, డిపాజిట్టు రు 35/- లు
4 రవ వార్డు ఏలూరురోడ్డుకు చిన కోట వీధి మెటలు, [illegible] మెటలు వేయుటకు - ఎస్టిమేటు రు 6400/-లు, డిపాజిట్టు రు 320/-లు
5. పండరిపురం రవ క్రాస్‌రోడ్డు మెటలు వేయుటకు - ఎస్టిమేటు రు 4250/లు, డిపాజిట్టు రు 215/- లు
6 వ, 6 వార్డుల మధ్య మెటలు రోడ్డు వేయుటకు - ఎస్టిమేటు రు 2550/-లు, డిపాజిట్టు రు. 130/-లు

(సం) జి. ఎ. ప్రకాశరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
చిలకలూరిపేట పంచాయతీ,
చిలకలూరిపేట, 26-2-62

ఆంధ్రలో పార్లమెంటు ఎన్నికల ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఖమ్మం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ లక్ష్మీకాంతమ్మ గెల్చిన ఖమ్మం పార్లమెంటు స్థానంలో పోలయిన వోట్ల వివరాలు :

మొత్తం వోట్లు	4,50,661
శ్రీమతి లక్ష్మీకాంతమ్మ	1,61 806
శ్రీ టి. బి విఠల్ రావు (కమ్యూ)	1,61,46
వెంకటేశ్వర్లు (ఇం)	18,529
చెల్లనివి	102.

నెల్లూరు

నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ [illegible] గెల్చారు

మొత్తం ఓట్లు	8,44,187
శ్రీ బి అంజప్ప (కాం)	1,56,306
ఎం రామకృష్ణయ్య (స్వ పా)	93 801
ఇ బి చిన్నయ్య (రి)	65,867
జి. నిరీక్షణరావు (ఇండి)	21,183
చెల్లనివి	8048

కాకినాడ

కాకినాడ నియోజకవర్గంలో శ్రీ మం. తిరుమలరావు (కాం) ఎన్నికయ్యారు

మొత్తం ఓట్లు	4,46,295
పోలయినవి	3,24,510
ఎం. తిరుమలరావు (కాం)	1,43 575
సి హెచ్ రామారావు (కమ్యూ)	1,24,891
జై శేషగిరిరావు (స్వ పా)	47,824
చెల్లనివి	8480

అమలాపురం

అమలాపురం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి యస్ మూర్తి గెల్చారు

మొత్తం ఓట్లు	4,78 247
పోలయినవి	3,86,789
శ్రీ బి యస్ మూర్తి (కాం)	1,51,489
కె. టి మోహనరావు (కమ్యూ)	1,38,869
జి అమృతకుమార్ (రిపబ్లికన్)	85,465

నరసీపట్నం

నరసీపట్నం లోక్ సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ [illegible] ఎన్నికయ్యారు

మొత్తం ఓట్లు	4,07 243
పోలయిన ఓట్లు	3,73,5[illegible]8
మాచిరాజు	78 518
బాపన్నదొర (స్వ పా.)	72,177
పి బాలరాజు (కమ్యూ)	47,291

శ్రీకాకుళం

శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. రాజగోపాలరావు ఎన్నికయ్యారు

మొత్తం ఓట్లు	4,48 674
పోలయినవి	2,78,816
బి రాజగోపాలరావు (కాం)	1,12,172
కె శ్రీనివాసరెడ్డి (స్వ.పా)	80,8 7
కె సుబ్బారావు (ఇం)	37,439
శ్రీమతి గుండె[illegible] (ఇం)	17,640
సర్దార్ శ్రీపాద్ (రి)	15,785
చెల్లనివి	10,583

రాజమండ్రి

రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. యస్ రాజు ఎన్నికయ్యారు

మొత్తం ఓట్లు	4,50,040
పోలయినవి	3 28,655
శ్రీ డి యస్. రాజు	1 75,602
నల్లా రెడ్డి నాయుడు (ఇండి)	52,228
అల్లు చిన వీరభద్రం (ఇండి)	49,860
[illegible] రామారావు (జన	40,769
చెల్లనివి	10,168

రాజంపేటలో స్వతంత్రపార్టీ అభ్యర్థి ఎన్నిక

కడపజిల్లా రాజంపేట నియోజకవర్గం నుండి స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ సి యల్. నరసింహారెడ్డి ఎన్నికయ్యారు

ఆంధ్రప్రదేశ్ నుండి స్వతంత్రపార్టీ టిక్కెట్టుపై ఎన్నికయినది వీరొక్కరే

మొత్తం ఓట్లు	4,41,547
పోలయిన ఓట్లు	3,01, 05
సి యల్. నరసింహారెడ్డి (స్వ. పా)	1,55,017
టి. యన్ విశ్వనాథరెడ్డి (కాం)	1,37,752
చెల్లని ఓట్లు	8,936

బొంబాయి ఓడరేవు కార్మికుల సమ్మె
నాల్గవనాడుకూడా కొనసాగింపు

బొంబాయి, ఫిబ్రవరి 28

బొంబాయి పోర్టు ట్రస్టుకు చెందిన "కన్నెరి" అనే ఓడమీద పనిచేసే 835 గుమాస్తాలు, తదితర కార్మికులు నాల్గవ నాడు కూడ సమ్మె చేయసాగారు రాత్రిపూట పనికి అదనం జీతం చెల్లించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

ఈ సమ్మె కల ఓడరేవులో మొత్తం 32 ఓడలపని నిలిచిపోయిందని ఒక ఉన్నతాధికారి చెప్పారు.

ఢిల్లీ లోక్‌సభ ఫలితాలు

న్యూఢిల్లీ నియోజకవర్గంలో జనసంఘ అభ్యర్థి శ్రీ బలరాజ్ మధోక్ పైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మెహర్ చంద్ ఖన్నా 32 వేల ఓట్లకు పైబడ్డ మెజారిటీతో గెలిచారు.

శ్రీ మధోక్ ప్రస్తుతం లోక్ సభలో సభ్యుడు

ఔటరు ఢిల్లీ

ఔటరు ఢిల్లీ నియోజకవర్గంలో జనసంఘ అభ్యర్థి శ్రీ [illegible] పై కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చౌదరి బ్రహ్మప్రకాశ్ 13 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు.

కరోల్‌బాగ్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

కరోల్ బాగ రిజర్వుడు స్థానంలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ నావల్ ప్రభాకర్ జనసంఘ అభ్యర్థి శ్రీ శివనారాయణ్ పైన 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు.

సాదర్

సాదార్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శివచరణ్ గుప్తా జనసంఘ అభ్యర్థి శ్రీ మహావీర్ పైన 24 వేల వోట్ల మెజారిటీతో నెగ్గారు.

యు. పి. స్వతంత్ర, సోషలిస్టుపార్టీ నాయకుల ఓటమి

లక్నో, ఫిబ్రవరి 28

ఉత్తరప్రదేశ్ స్వతంత్రపార్టీ నాయకుడు యస్. కె. డి. పాలివాల్, సోషలిస్టు పార్టీ నాయకుడు బ్రిజ్ రాజ్ సింగ్ లు లోక్ సభ ఎన్నికలలో ఓడిపోయారు.

11 మందిమంత్రుల్లో ఏడుగురి ఓటమి
మైసూరు రాష్ట్రంలో

బెంగుళూరు ఫిబ్రవరి 28

మైసూరు రాష్ట్ర శాసనసభకు పోటీచేసిన 11 మంది మంత్రుల్లో ఇప్పటికి ముగ్గురు మాత్రమే గెల్చారు. ఏడుగురు ఓడిపోయారు. మిగతా ఒకరి నియోజకవర్గం ఫలితాలు ప్రకటించబడలేదు

మైసూరులో స్వతంత్ర పార్టీ అధ్యక్షుని ఓటమి

బెంగుళూరు, ఫిబ్రవరి 28

మైసూరు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసిన రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెలగాడి కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు

ప. బెంగాల్ స్పీకర్ ఓటమి

కలకత్తా, ఫిబ్రవరి 28

ప్రస్తుత పశ్చిమ బెంగాల్ శాసనసభ స్పీకర్ శ్రీ బంకిం [illegible] కార్, [illegible] శాసనసభ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి నేడు ఓడిపోయారు.

వామపక్ష ఐక్య సంఘటన బలపరచిన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ [illegible] దాస్, వీరిని ముక్కోణపు పోటీలో 3,608 ఓట్ల మెజారిటీతో ఓడించారు

ప్రధాని నెహ్రూ ఎన్నిక

అలహాబాద్ ఫిబ్రవరి 28

ప్రధాని నెహ్రూ, ఉత్తర ప్రదేశ్‌లోని ఫూల్‌పూర్ నియోజకవర్గంనుండి లోక్ సభకు 64,571 వోట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు

నియోజకవర్గం మొత్తం ఓట్లు	4 09,292
పోలయినవి	2,01,323
నెహ్రూ	1,18,931
రామమనోహర్ లోహియా (సో)	54, 360
రామనారాయణ్ [illegible] (ఆర్ ఆర్ పి)	9,116
ఇందుజీవ్ (ఇం)	6,693
హరిశంకర్ రాయ్ (ఇం)	3,394
చెల్లని ఓట్లు	8,829

నవంబరు మొదటివారంలో అంతర్జాతీయ పత్రికా సంస్థవారు [illegible] దిన పత్రికల [illegible] ఒకటి ఏర్పాటు చేస్తున్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి రాజీనామా

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్యగారు నేడే తన మంత్రివర్గం రాజీనామాను రాష్ట్ర గవర్నరుకు అందజేశారు.

కొత్త మంత్రివర్గం యేర్పడేవరకు పదవిలో ఉండవలసిందిగా శ్రీ సంజీవయ్యను గవర్నరు కోరారు

ఎన్నికల్లో ఓడిపోయిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ. వి రంగారెడ్డి, పరిశ్రమలమంత్రి కొండా లక్ష్మణ్, ప్రజారోగ్యశాఖ మంత్రి పిడతల రంగారెడ్డి, సాంఘికసంక్షేమశాఖమంత్రి శ్రీమతి మసూమాబేగం గారలు, వ్యక్తిగతముగా అందజేసిన రాజీనామాలను గవర్నరు అంగీకరించారని అంతకు ముందు అధికార ప్రకటన వెలువడింది ఈ రాజీనామా మార్చి మొదటి తేదీ ఉదయం నుండి అమలులోకి వస్తుందన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రి, నందాల గెలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

కేంద్ర ప్రణాళికా శాఖామంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా గుజరాత్‌లోని సబర్‌కాంఠా నియోజకవర్గం నుండీ, కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఉత్తర ప్రదేశ్‌లో అలహాబాద్ నియోజకవర్గంనుండి లోక్ సభకు ఎన్నికయ్యారు.

స్వతంత్రపార్టీ, ప్ర సో పా అభ్యర్థులను శ్రీ నందా, జనసంఘం అభ్యర్థిని శ్రీ శాస్త్రి పెద్ద మెజారిటీలతో ఓడించారు.

కేరళలో సీట్లే కాకుండా ఓట్లలో కూడా కమ్యూనిస్టుల పైచేయి

తిరువనంతపురం, ఫిబ్రవరి 28

కేరళలో కమ్యూనిస్టుపార్టీ బలపరచిన స్వతంత్రులూ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ అభ్యర్థి కలిసి సంపాదించిన ఓట్లను మినహాయించి, కేవలం కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకుమాత్రమే వచ్చిన ఓట్లను లెక్కగట్టినా, కాంగ్రెసు కన్న కమ్యూనిస్టుపార్టీదే పైచేయి అని తేలింది

కేరళలో ఈసారి పార్లమెంటుకు మాత్రమే ఎన్నికలు జరిగాయి కేరళలోని 18 స్థానాలలో కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలకు చెరి ఆరు స్థానాలూ, కమ్యూనిస్టుపార్టీ బలపరచిన స్వతంత్రులకు 3 స్థానాలు, పార్టీ బలపరచిన రివల్యూషనరీ సోషలిస్టు అభ్యర్థికి ఒక స్థానం ముస్లింలీగ్ కు, రెండు స్థానాలు వచ్చాయి కాంగ్రెసు బలపరచిన ప్రజాసోషలిస్టుపార్టీకి ఒక్క స్థానం కూడాలేదు.

మొత్తం ఓట్లలో సుమారు 70 5 శాతం ఓట్లు పోలయ్యాయి పోలయిన ఓట్లలో కాంగ్రెసుకు 18 లక్షల 95 వేల ఓట్లు, (33.6 శాతం) ప్రజాసోషలిస్టు పార్టీకి 5 లక్షల 60 వేలు (9 7 శాతం) కమ్యూనిస్టు పార్టీకి 19 లక్షల 60 వేలు (34 7 శాతం), ఆర్ యస్ పి కి 1 లక్షా 99 వేలు (3 5 శాతం) ముస్లింలీగుకు 2 లక్షల 48 వేలు ఓట్లు వచ్చాయి నాల్గు సీట్లకు పోటీ చేసిన జనసంఘుకు 31 వేల ఓట్లు స్వతంత్రపార్టీ అభ్యర్థికి 9675 ఓట్లు మాత్రమే వచ్చాయి.

అంటే కాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీల కూటమికి ఈసారి 43 2 శాతం ఓట్లు రాగా, కమ్యూనిస్టుపార్టీకి, పార్టీ బలపరచిన తదితరులకు మొత్తం 48.5 శాతం ఓట్లు వచ్చాయి.

కేరళ లోక్ సభ ఎన్నికల ఫలితాలను గురించి కేరళ కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభపార్టీ కార్యవర్గమూ కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు శాసనసభ పార్టీల సంయుక్త సమావేశమూ నేడు చర్చించింది.

ఆంధ్ర లోక్‌సభ ఎన్నికల ఫలితాలు
కమ్యూనిస్టుల సంఖ్య 4 నుండి 7 కు పెరుగుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్‌లోని 43 పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ 34, కమ్యూనిస్టు పార్టీ 7, స్వతంత్రపార్టీ 1, కమ్యూనిస్టుపార్టీ బలపరచిన ఇండిపెండెంటు 1 స్థానాలు గెల్చుకొన్నవి

గత ఎన్నికలలో ఆంధ్రనుండి ఎన్నికయిన కమ్యూనిస్టుల సంఖ్య 4.

వివిధ రాష్ట్రాల్లో పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 1

పశ్చిమ బెంగాల్

ప్రకటించిన ఫలితాలు :	237
కాంగ్రెసు	147
కమ్యూనిస్టుపార్టీ	46
ఆర్ యస్. పి.	7
పి యస్. పి	5
లోక్ సేవా సంఘం	4
ఫార్వర్డుబ్లాకు	12
ఇండిపెండెంట్లు	14
గూర్ఖాలీగు	2

మధ్యప్రదేశ్

ప్రకటించిన ఫలితాలు :	
కాంగ్రెసు	124
జనసంఘం	41
సోషలిస్టు	14
స్వతంత్రపార్టీ	2
హిందూమహాసభ	6
పి. యస్ పి	32
ఇండిపెండెంట్లు	39
రామరాజ్యపరిషత్	10
కమ్యూనిస్టులు	1

పంజాబు

ప్రకటించిన ఫలితాలు :	152
కాంగ్రెసు	90
అకాలీలు	19
కమ్యూనిస్టులు	9
జనసంఘం	8
సోషలిస్టులు	4
స్వతంత్రపార్టీ	3
ఇండిపెండెంట్లు	19

ఉత్తరప్రదేశ్

ప్రకటించిన ఫలితాలు	
కాంగ్రెస్	233
పి. యస్. పి.	30
జనసంఘం	46
సోషలిస్టులు	24
కమ్యూనిస్టులు	13
రిపబ్లికన్లు	5
ఇండిపెండెంట్లు	31
స్వతంత్ర	15

మహారాష్ట్ర

ప్రకటించిన ఫలితాలు :	
కాంగ్రెస్	210
కమ్యూనిస్టు	6
పెజెంట్సు అండ్ వర్కర్సుపార్టీ	15
ఇండిపెండెంట్లు	15
పి యస్ పి.	9
రిపబ్లికన్	3
సోషలిస్టు	1

కాశ్మీరు

ప్రకటించిన ఫలితాలు :	202
నేషనల్ కాన్ఫరెన్సు	69
ప్రజా పరిషత్	1

వెకో
విరోచన టాబ్లెట్ కడుపులో మెలిపెట్టదు.
తియ్యగావుండును అన్నికొట్లలోదొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

రు 6-లకే గడియారం



5 సంవత్సరముల గ్యారంటీతో 15 జ్యూయల్స్ వెల్స గడియారం. చెయిన్ సిస్టమ్‌ద్వారా రు 6/- లకే పొందగలరు పోస్టేజీ అదనం. మా హనీమూన్ సెంటు ప్రచారము చేయుటకు ఈ స్కీము ప్రవేశపెట్టబడినది. పూర్తి సంతృప్తి లేనియెడల డబ్బువాపసు ఈరోజే వ్రాయండి.
Swiss Watch Trading Co.,
(V. A. V.) Jullundur city.

జనసంఘం ప్రధానకార్యదర్శి, హిందూమహాసభాధ్యక్షుల ఓటమి

లక్నో, ఫిబ్రవరి 28

ఉత్తరప్రదేశ్ లక్నో నియోజకవరం నుండి లోకసభకు పోటీ చేసిన అఖిలభారత జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అతల్ బిహారీ వాజ్‌పాయిని, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి కె ధోన్ 30 వేల మెజారిటీతో ఓడించారు అయితే వాజ్‌పాయి బలరామ్‌పూర్ నియోజకవర్గం నుండి కూడా పోటీ చేస్తున్నారు అక్కడ కూడా కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి సుభద్రాజోషీయే మెజారిటీలో ఉన్నారు

అదేవిధంగా ఉత్తరప్రదేశ్ గోరక్‌పూర్ లోక్‌సభ నియోజకవరంలో అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షుడు కాంగ్రెస్ అభ్యర్థి సింహాసన్‌సింగ్ చేతిలో ఓడిపోయారు

మైసూరు రైతు నాయకుని విజయం

మంగళూర్, ఫిబ్రవరి 28

మైసూరు రాష్ట్ర కిసాన్ సభ అధ్యక్షుడు, కమ్యూనిస్టు నాయకుడు అయిన శ్రీ ఏ కృష్ణశెట్టి మంగళూరు - 2 నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎనిమిదివేల మెజారిటీతో ఓడించి రాష్ట్రశాసనసభకు ఎన్నికయ్యారు

బెంగాల్ పి యస్ పి నాయకుని వోటమి

కలకత్తా, ఫిబ్రవరి 28

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ పి. సి. ఘోష్ కొంటాయ్ నియోజకవర్గంనుండి లోక్ సభకు పోటీచేసి ఓడిపోయారు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బసంతకుమార్ దాస్ 8 వేల ఓట్ల మెజారిటీతో ఈయనను ఓడించారు.

సోమనాధ లాహిరి విజయం

కలకత్తా, ఫిబ్రవరి 28

పశ్చిమ బెంగాల్ అలిపూర్ శాసనసభ నియోజకవర్గంలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ సోమనాధ లాహిరి ఎన్నికయ్యారు

మొత్తం ఓట్లు	85,082
పోలయినవి	36,641
లాహిరి	21 070
శైలేంద్రనాథ బెనర్జీ (కాం)	14,890
చెల్లనివి	681

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని పరాజయం

లక్నో ఫిబ్రవరి 28

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్ లోక్ సభకు ముజఫర్‌నగర్ నియోజకవర్గం నుండి పోటీచేసి ఓడిపోయారు. ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ యశ్పాల్ సింగ్ 50 వేల మెజారిటీతో గెలిచారు.

లోక్‌సభకు మాళవ్యా, కబీర్ల ఎన్నిక

బొంబాయి, ఫిబ్రవరి 28

లోక్ సభకు కేంద్ర గనుల మంత్రి శ్రీ కె. డి. మాళవ్యా ఎన్నికయ్యారు వీరు ఉత్తర ప్రదేశ్‌లోని బస్తీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు

కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ పశ్చిమ బెంగాల్‌లోని బషీర్‌హాట్ నియోజకవర్గంనుండి లోక్ సభకు ఎన్నికయినట్లు రూఢిగా తెలుస్తున్నది ఈయన కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ అబ్దుల్ రజాక్ ఖాన్‌ను ఓడించారు.

ఓడిన పంజాబు మంత్రి రాజీనామా

ఛండీఘర్, ఫిబ్రవరి 28

పంజాబు శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ చౌధురి సురాజ్ మాల్ రాజీనామాను గవర్నరుకు ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ అందజేశారు. గవర్నరు అంగీకరించారు.

బీహార్‌లో మరొక కమ్యూనిస్టు గెలుపు

పాట్నా, ఫిబ్రవరి 28

బీహారు రాష్ట్ర శాసనసభకు [illegible] నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పీతాంబర్ సింగ్, కాంగ్రెస్ అభ్యర్థిని ఆరువేల పైచిలుకు మెజారిటీతో ఓడించి ఎన్నికయ్యారు.

మార్చిమధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వాల ఏర్పాటు

***

7 వ తేదీకే నాయకుల ఎన్నిక పూర్తికావాలని
కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

కొత్తగా ఎన్నికైన రాష్ట్ర శాసనసభల కాంగ్రెసు పార్టీలు మార్చి 7 వ తేదీకి పార్టీ నాయకులను ఎన్నుకొని మార్చి మధ్య భాగంలో కొత్త ప్రభుత్వాలను ఏర్పాటు చేయనున్నాయి.

ఇప్పటికి ప్రకటించిన ఎన్నికల ఫలితాలనుబట్టి రాజస్థాన్ మధ్యప్రదేశ్‌లలో తప్ప తక్కిన అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెసుపార్టీకే మెజారిటీ వచ్చినట్లు తేలింది. దీనిని సమీక్షించడానికి నేడిక్కడ 90 నిముషాల పాటు సమావేశమైన కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు పై నిర్ణయం చేసింది.

నేటి సమావేశం ప్రధానంగా కాంగ్రెసు అగ్ర నాయకులు ఎన్నికల్లో నుంచి తమ పార్టీ బయటపడిన తర్వాత ఒకచోటకూడిసంభాషించుకోవడంగా మాత్రమే జరిగింది.

అయితే యీ సమావేశంలో తమ పార్టీ పొందిన పరాజయాలనుకూడా పరిశీలించారు ఈ పరాజయాల్లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా కట్జూ, కాబోవు మైసూరు ముఖ్యమంత్రి అనుకుంటున్న కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ నిజలింగప్ప పొందిన ఓటములు ముఖ్యం.

ఇంతేగాక కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయికి గుజరాత్‌లో కుడి భుజంగావుంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి డా జీవరాజ్ మెహతాతో నాయకత్వ పోటీకి సిద్ధమౌతున్న శ్రీ బల్వంతరాయ్ మెహతా యీ ఎన్నికల్లో ఓడిపోయారు. దీనితో డా. మెహతాకు పోటీ అంతగా వుండదు.

రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో నాయకుల ఎన్నిక విషయంలో ఒక ప్రత్యేక పరిస్థితి ఏర్పడిందా అని ప్రశ్నించగా దానిని కొద్ది రోజులలోనే స్థానిక పరిస్థితులను అనుసరించి నిర్ణయించగలమని కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు

డా కట్జూగాని, శ్రీ నిజలింగప్ప గాని నాయకులుగా ఎన్నిక కాగలరా అని ప్రశ్నించగా ఓడిపోయిన వ్యక్తులు ఎన్నికలు పూర్తయిన ఇంత త్వరలోనే ఆలా ఎన్నిక కావడం సాంప్రదాయం కాదనీ, అయితే కొన్ని సందర్భాలలో కొన్ని మినహాయింపులు వుండవచ్చుననీ ఆ ప్రతినిధి చెప్పారు నేటి యీ సమావేశానికి శ్రీయుతులు నెహ్రూ, జగజీవన్‌రామ్, ధేబర్, మొరార్జీ దేశాయి, శ్రీమతి ఇందిరా గాంధీ హాజరైనారు.

పోలైనఓట్లకంటె, లెక్కింపులో ఎక్కువ

కేసముద్రం, ఫిబ్రవరి 28

డోర్నకల్లు నియోజకవర్గం బలపాల పోలింగ్ బూత్‌లో పోలైన ఓట్లకంటె, లెక్కింపులో 73 వోట్లు ఎక్కువ ఉన్నట్లు తేలింది

ఈ నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన గెలిచినట్లు ప్రకటనకూడ వెలువడింది.

శాసనసభ సమావేశంలో భూసంస్కరణల బిల్లుకు సవరణలు ప్రతిపాదించడం ఇప్పుడు సాధ్యం కాదని కేరళ మంత్రి ఉవాచ.

అశోకమెహతా పరాజయం

లక్నో, ఫిబ్రవరి 28

ఉత్తరప్రదేశ్‌లోని దేవ్‌రియావో నియోజకవరం నుండి లోకసభకు పోటీచేసిన అఖిలభారత ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా ఓడిపోయారని ఇక్కడ అధికార వార్త అందింది. వివరాలు ఇంకా తెలియదు.

సావిత్రి
సౌందర్య రహస్యం...
'లక్స్‌వల్ల నా చర్మసౌందర్యం అతి మనోహరం!'

సావిత్రి సౌందర్య రహస్యం వ్యక్తమయింది! స్వచ్ఛమైన ఆమె సౌందర్యాన్ని చూడగానే ఏమి వాడుతున్నారా, అని ఆశ్చర్యమౌతుంది. శుద్ధమైన, సౌమ్యమగు లక్స్! మీ సౌందర్యముకోసం లక్స్ ఎందుకువాడగూడదు? లక్స్ వాడితే...దాని సౌమ్యమైన నురగవల్ల పెంపొందే మీ రూపం అతిసుందరం. లక్స్ వాడితే...దాని దివ్య పరిమళం మీ అంగ అంగాలను వివశింపజేస్తుంది. లక్స్‌వాడండి...నాలు వెల్లరంగులలో ఏదైనా ఎన్నుకోవచ్చు! మీ ప్రియమైన తెలుపులో కూడా వున్నది. మిమ్మలను మనోహరంగా వుంచేది లక్స్.

సినీతారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన,సౌమ్యమగు సబ్బు.



'రంగులు ఎంతో సుందరం [illegible] ఎంతో కోమలం!' అన్నది సావిత్రి
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి
LTS.109-X32 TL

శ్రీ ఎ.బి. నాగేశ్వరరావుగారి ఇంటిపై కాంగ్రెసువారిచే రాళ్ల వర్షం, బండబూతులు

రాజమండ్రి, ఫిబ్రవరి 28

రాజమండ్రినుండి శాసనసభకు ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థి గౌరవార్థం ఏర్పాటైన ఊరేగింపు సందర్భంలో తమ ఇంటిమీద గంటసేపు కాంగ్రెసువారు రాళ్ళవర్షం కురిపించి, బండబూతులు తిట్టారని మాజీమంత్రి శ్రీ ఎ.బి. నాగేశ్వరరావు నేడొక ప్రకటన చేశారు (ఈ వార్త క్లుప్తంగా ఇదివరకే ఇచ్చాము—సం)

వారా ప్రకటనలో ఇలా తెలుపుతున్నారు

"రాజమండ్రి నుండి ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వీరభద్రరావు గౌరవార్థం సాగించిన ఊరేగింపు సందర్భంలో నిన్న సాయంత్రం 7-35 గంటలనుండి 8-20 గంటలవరకు కాంగ్రెసువారు, వారి సానుభూతి పరులు నా ఇంటిమీద రాళ్లురువ్వి, బండబూతులు తిట్టసాగారు. ఈ అల్లరిచేసినవారు కొందరు స్త్రీలమీదకూడా [illegible] విసిరారు.

"ఇందులో అతి విచారకర విషయం ఏమంటే ఆ ఊరేగింపులో శ్రీయుతులు కె. లింగరాజు, ఎస్. పోతురాజు (పట్టణ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు), [illegible] వెంకటస్వామి, జి. సదాశివరావు, ఆర్. రామకృష్ణ, వై. కృష్ణమూర్తి, కె. వెంకటసుబ్బయ్య, ఎం. చంద్రశేఖరం, పి. పల్లంరాజు ముఖ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు కూడ వున్నారు. వారిలో ఎవరూ కూడ ఈ అల్లరిమూకను అదుపులో పెట్టడానికి ప్రయత్నించలేదు.

"ఊరేగింపు నా యింటివద్దకు వచ్చే సమయంలో శ్రీ వీరభద్రరావును గౌరవించాలని నేనొక పూలదండ తీసుకొని తయారుగా వున్నాను. శ్రీ వీరభద్రరావు నిలుచున్న జీపు రాకపూర్వమే ఊరేగింపులో ముందు భాగంలోనివారు పోలీసు [illegible] భద్రత కల్పించవలసిన అవసరం కలిగేటంత చెడుగా ప్రవర్తించారు. అప్పటికే నా గదిలోని టేబిల్ మీద పడేలా చాలామంది [illegible] వీరిలో మునిసిపల్ ఉద్యోగి శ్రీ ఎం. రాధ అనుచరుడు కూడ వున్నాడు.

"కాంగ్రెసువారు ప్రముఖంగా పాల్గొన్న యిలాంటి సంఘటనకు నేను విచారిస్తున్నాను. రాజమండ్రిలో కాంగ్రెసునాయకత్వం ఇలాంటి స్థితికి జారిపోవడంతో [illegible]; ప్రముఖ కాంగ్రెసు వాదులు ఉండి కూడా అసభ్యంగా ప్రవర్తించితే పట్టించుకోకపోవడం, గూండాగిరిని ప్రోత్సహించడం తమకు ఖ్యాతిదాయకమనుకుంటున్నారేమో కూడ!"

ఉగాండా ప్రధాన మంత్రిగా కివానుకా

కంపాలా, ఉగాండా, ఫిబ్రవరి 28

ఉగాండా ప్రధాన మంత్రి కివానుకా నేటి రాత్రి 12 మంది ఆఫ్రికన్లను తన మంత్రివర్గ సభ్యులుగా చేర్చుకున్నారు. ఉగాండాకు స్వపరిపాలన రేపు ఏర్పడుతున్నది. రేపటినుండి కివాను ప్రధాన మంత్రి కానున్నారు.

అడుసుమల్లిలో 1200 కార్మిక కుటుంబాల ఇబ్బంది

నేషనల్ టుబాకో కంపెనీ పని ప్రారంభించనందున

పరుచూరు, మార్చి 1

గుంటూరుజిల్లా అడుసుమల్లి నేషనల్ టుబాకో అధికార్లు ఈ సంవత్సరం ఇంతవరకూ కంపెనీని తెరచి పని ప్రారంభించనందువల్ల 1200 కార్మిక కుటుంబాలు నిరుద్యోగానికి గురయ్యాయి. ఈ కంపెనీ ఇప్పటికి 20 సంవత్సరాలనుండి పని చేస్తున్నది. ఈ కంపెనీపైన ఈ ఇరవై సంవత్సరాల నుండి ఆధారపడి పనిచేస్తున్న వారికి ఈ సంవత్సరం పని కల్పించబడకపోవడంతో 1200 కుటుంబాలు అతి దీనావస్థలో పడ్డాయి.

కంపెనీ తెరచి పని ప్రారంభించవలసిందిగా నేషనల్ టుబాకో కార్మిక సంఘం అధికార్లకు విజ్ఞాపన పత్రాన్ని కూడ అందజేసింది. అయినప్పటికీ ఇంతవరకూ పని ప్రారంభించలేదు.

ఇప్పటికైనా ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకొని కంపెనీని ప్రారంభింపచేసి 1200 కార్మిక కుటుంబాలను రక్షించవలసిందిగా ప్రభుత్వాన్ని కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ కులపి వెంకటేశ్వర్లు గారు కోరుతున్నారు.

మరోసారి ఎన్నికకై తారాసింగ్ డిమాండ్

సర్హాలీ నియోజక వర్గంలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29

పంజాబులోని సర్హాలీ శాసనసభ నియోజక వర్గంలో మరోసారి ఎన్నిక జరిపించాలని కోరుతూ ఎలెక్షన్ కమీషనర్ శ్రీ కె.వి.కె. సుందరంవద్దకు మాస్టర్ తారాసింగ్ నాయకత్వాన తొమ్మిదిమంది కలిసి [illegible]

ఈ స్థానంలో పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ 84 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

ఈ నియోజక వర్గంలో ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని మాస్టర్ తారాసింగ్ ఒక మెమోరాండం సమర్పించారు.

ఎలెక్షన్ కమిషనర్‌తో మాటాడి వచ్చిన తర్వాత మాస్టర్ తారాసింగును విలేకరులు కలుసుకోగా ప్రస్తుతం ఈ విషయాన్ని ఎలెక్షన్ కమిషనర్ పరిశీలిస్తున్నారని మాత్రమే ఆయన చెప్పారు.

మహారాష్ట్ర శాసనసభకు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థులను శ్రీ వై.బి. చావన్ ఒకచోట సమావేశపరిచారు.

మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి ఓటమి

డిప్యూటీ స్పీకర్ కూడ

బెంగుళూరు, ఫిబ్రవరి 28

మైసూరు రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరన్న గౌడ మద్దూరు శాసనసభ నియోజక వర్గంలో ఓడిపోయారు.

డిప్యూటీ స్పీకరు శ్రీ ఎల్.హెచ్. తిమ్మబోవి ముడిగెరె నియోజక వర్గంలో ఓడిపోయారు. ఆయనపై ప్రజా సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ రంగనాథ్ గెలిచారు.

మొత్తం వోట్లు	56277
పోలైనవి	38958
రంగనాథ్ (పి.ఎస్.పి)	10428
తిమ్మబోవి (కాం)	10418
దొడ్డయ్య (ఇండి)	1290
చెల్లనివి	1872

దీనితో మరో ఆరుగురు మంత్రులు, ముగ్గురు ఉపమంత్రులు ఓడిపోయిన విషయం విదితమే.

అస్సాం పి.ఎస్.పి. నాయకుని ఓటమి

గౌహతి, ఫిబ్రవరి 28

అస్సాం ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ హరేశ్వరగోస్వామి రాంపూర్ నియోజక వర్గంలో పోటీ చేసి ఓడిపోయారు. ఆయన పైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హరేంద్రనాథ తలూక్‌దార్ (కాం) నాలుగువేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఉత్తరప్రదేశ్ మాజీమంత్రి ఓటమి

లక్నో, ఫిబ్రవరి 28

ఉత్తరప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో మాజీమంత్రి శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ (కాం) ఖైర్ నియోజక వర్గంలో ఓడిపోయారు. ఆయనపైన స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ చైతన్య రాజ బసిగ్ ఏడువేల ఓట్ల మెజారిటీతో గెలిచారు.

పంజాబ్ ఉపమంత్రి ఓటమి

ఛండీగర్, ఫిబ్రవరి 27

పంజాబ్ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో నరవాణా నియోజక వర్గంలో పోటీచేసిన రాష్ట్ర ఇరిగేషన్ ఉపమంత్రి శ్రీ చౌధరి దళ్బీర్‌సింగ్ ఓడిపోయారు. మంత్రిపైన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ అమర్‌సింగ్ 7821 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

మహారాష్ట్ర ఉప మంత్రి పరాజయం

బొంబాయి ఫిబ్రవరి 28

మహారాష్ట్ర ఆరోగ్యశాఖా ఉపమంత్రి శ్రీ మదన్‌గోపాల్ అగర్వాల్ నాగపూర్-1 శాసనసభ నియోజక వర్గంనుండి ఓడిపోయారు. ఉపమంత్రిపైన నాగ విదర్భ ఆందోళన సమితి నాయకుడు శ్రీ బినాయక్ శిఖారం దండేకర్ 17 వేల ఓట్లకు పైబడ్డ మెజారిటీతో విజయం పొందారు.

కేంద్రడిప్యూటీమంత్రి సతీశ్ చంద్ర ఓటమి

లక్నో, ఫిబ్రవరి 28

కేంద్రపరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్ చంద్ర ఉత్తరప్రదేశ్ లోని బరేల్లీ లోక్ సభ నియోజక వర్గంలో ఓడిపోయారు. ఆయనపైన పోటీచేసిన జనసంఘ అభ్యర్థి శ్రీ బ్రిజ్ రాజ్ సింగ్ 11 వేల ఓట్లతో నెగ్గారు.

ఐరాసపై షోంబే ఆరోపణలు

అధికారుల ఖండన

ఎలిజబెత్‌విల్లే, ఫిబ్రవరి 28

కటాంగా ఐరాస విమానాలు ఎలిజబెత్‌విల్లేకి 280 మైళ్ళ దూరంలో వున్న కాబోలా విమానాశ్రయం పైన దాడి చేశాయన్న కటాంగా అధిపతి షోంబే ఆరోపణలు అబద్ధమని ఐరాస అధికారులు నేడు ఖండించారు. పైగా ఒక ఐరాస హెలికాప్టర్ విమానంపై షోంబే సైనికులే కాల్పులు జరిపారని ఈ అధికారులు అన్నారు.

డాకర్‌లో ఆఫ్రికా అభివృద్ధి సంస్థ

అడిస్‌అబాబా, ఫిబ్రవరి 28

సెనెగల్ రాజధాని డాకర్‌లో "ఆఫ్రికా దేశాల ప్రణాళికాభివృద్ధి నూతన సంస్థ" నొకదాన్ని ఏర్పాటు చేయాలని ఐరాస ఆఫ్రికా ఆర్థిక సంఘం నేడు నిర్ణయించింది. ఈ సంస్థ ఆఫ్రికా ఆర్థిక వేత్తలను తరిఫీదు చేస్తుందట.

బీహార్‌లో మరో కమ్యూనిస్టు సభ్యుని ఎన్నిక

పాట్నా, ఫిబ్రవరి 28

బీహార్ శాసనసభా ఎన్నికల్లో కోజేపూర్ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ శివబదన్ సింగ్ ఎన్నికైనారు.

ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ శివాలక్ ప్రసాద్ యాదవ్ (కాం) 878 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

జార్ఖండ్ పార్టీ నాయకుని ఎన్నిక

కొలిబేర నియోజకవర్గం నుండి ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుశీల్ కుమార్ బాగే (జార్ఖండ్) ఎన్నికైనారు.

బెంగాలునుండి లోక్‌సభకు మరో కమ్యూనిస్టు ఎన్నిక

డాక్టర్ సరదీష్

కలకత్తా, మార్చి 1

పశ్చిమ బెంగాల్‌లోని కట్వా పార్లమెంటరీ నియోజక వర్గంనుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి డాక్టర్ సారదీష్ రాయ్ లోక్ సభకు ఎన్నుకోబడ్డారు. ఆయన కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ అతుల్ కుమార్ చందను 85,200 వోట్ల మెజారిటీతో వోడించారు.

మరో కేంద్ర డిప్యూటీ మంత్రి డాక్టర్ మనమోహన్ దాస్ రిజర్వు నియోజక వర్గంనుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. [illegible] కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె.పి. బాలార్ ఓడిపోయారు.

బెంగాల్‌నుండి రేణుకారే ఎన్నిక

కలకత్తా, ఫిబ్రవరి 28

మాల్డా నియోజక వర్గంనుండి పార్లమెంటుకు పోటీచేసిన శ్రీమతి రేణుకా రే (కాం) ఎన్నికైనారు.

కాంటై నియోజక వర్గంనుండి లోక్ సభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బసంత దాస్ ఎన్నికైనారు. ఈ స్థానంలో పోటీ చేసిన పి.ఎస్.పి. అభ్యర్థి శ్రీ పి.సి. ఘోష్ ఓడిపోయారు.

ఇండిపెండెంటు గెలుపు

నవద్వీప్ నియోజక వర్గంనుండి లోక్ సభకు వామ పక్షాలు బలపర్చిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ హరిపద చటర్జీ గెలుపొందారు.

మధ్యప్రదేశ్‌నుండి లోక్‌సభ అభ్యర్థులు

మధ్యప్రదేశ్ నుండి లోక్ సభకు ఎన్నికైన వివిధ పార్టీల అభ్యర్థుల సంఖ్యా వివరాలు —

మొత్తం స్థానాలు	36
ప్రకటించిన స్థానాలు	32
కాంగ్రెస్:	20
జనసంఘ్:	3
ప్ర. సో. పా.:	3
సోషలిస్టు:	1
రామరాజ్యపరిషత్	1
ఇండిపెండెంట్లు	4

రాజనందగాం నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వీరేంద్ర బహదూర్ సింగ్ ఎన్నికైనారు.

దుర్గ్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మోహన్‌లాల్ బకీవాల్ ఎన్నికైనారు. భోపాల్ నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి మైమూనా సుల్తాన్ హిందూ మహాసభ అభ్యర్థిపై అధిక మెజారిటీతో ఎన్నికైనారు. దామో నియోజక వర్గం (రిజర్వుడు) నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి సహోదరా బాయి ఎన్నికైనారు. లాష్కర్ నుండి రామరాజ్య పరిషత్ అభ్యర్థి శ్రీ రాజా విజయభూషణసింగ్ దేవ్ ఎన్నికైనారు.

దేవాస్ నియోజక వర్గంనుండి జనసంఘ అభ్యర్థి శ్రీ హుకుంచంద్ ఎన్నికైనారు. రీవా నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శివదత్ ఎన్నికైనారు. బిలాస్‌పూర్ నుండి ఇండిపెండెంట్ శ్రీ సత్యప్రకాశ్ ఎన్నిక అయినారు.

మహారాష్ట్రనుండి

మహారాష్ట్రకు చెందిన యావత్మాల్ నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దేవ్‌రావు శివరాం పాటిల్ లోక్ సభకు ఎన్నికైనారు.

హాత్కణంగ్లే నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె.ఎల్. మోరే ఎన్నికైనారు. చాందా పార్లమెంటరీ నియోజక వర్గంనుండి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ లాల్ శ్యామ్‌షా భగవాన్ సింగ్ ఎన్నికైనారు. రత్నగిరి నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి శారదాముఖర్జీ ఎన్నికైనారు. ఈమె కొద్దికాలం క్రితమే చనిపోయిన ఎయిర్ మార్షల్ ముఖర్జీ భార్య.


3వ వారం
జగపతి వారి
ఆరాధన
దర్శకత్వం వి.మధుసూదనరావు
రచన... చిరంజీవి, ఆత్రేయ
సంగీతం... ఎస్.రాజేశ్వరరావు
కెమెరా....... సి.నాగేశ్వరరావు
కళ. ఎస్.కృష్ణారావు. నృత్యం. చిన్ని, సంపత్
నిర్మాతలు. రంగారావు ● రాజేంద్రప్రసాద్
విశాలాంధ్ర, మైసూరు.... వాణి రిలీజ్
REVATHI



సంపాదకవర్గం, మోటూరు హనుమంతరావు అధ్యక్షుడు, [illegible] ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్ర [illegible] తరఫున ఎడిటర్, ప్రింటర్ [illegible]